దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
సమగ్ర వార్తా దినపత్రిక
epaper : https://varthaprabha.com
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 185 | ది.25-9-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఏపీలో నలుగురు ఐపీఎస్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగింత

**అమరావతి,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ఏపీలో నలుగురు ఐపీఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్ కు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఏపీ మార్క్ ఫెడ్ ఎండీ మనజీర్ జిలానీ సమూన్ కు స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఎస్.రామసుందర్ రెడ్డికి పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ గా ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఎండీ దినేష్ కుమార్ కు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతం..పోస్టుల భర్తీ, ప్రమాణాల పెంపు

- ఇకపై ఒకే చట్టం పరిధిలోకి అన్ని విశ్వవిద్యాలయాలు
- బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఛైర్ పర్సన్స్ గా ప్రముఖ పారిశ్రామికవేత్తలను నియమించేందుకు ప్రతిపాదనలు
- పీపీపీ విధానంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యూనివర్సిటీ ఏర్పాటు
- రాజధాని నవనగరాల్లో భాగంగా అమరావతిలో స్పోర్ట్స్ విలేజ్
- వచ్చే ఏడాది నుంచి కరికులం మార్పునకు నిపుణులతో కమిటీ
- రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకతతో వీసీల ఎంపిక
- విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్ కు 5 ఏళ్ల యాక్షన్ ప్లాన్
- ఉన్నత విద్యాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ఉన్నతవిద్యాశాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ అసమర్థ విధానాలు, ఉన్నత విద్యా రంగంపై చిన్న చూపు కారణంగా హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్టార్ గాడితప్పిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఉన్నత విద్యారంగాన్ని తిరిగి పట్టాలెక్కించి, మంచి ఫలితాలు సాధించేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యక్రమాలు చేపట్టాలని సిఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతంపై తక్షణం దృష్టిపెట్టాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ప్రైవేటు, ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతం.....అదే సమయంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రైవేటు యూనివర్సిటీలకు ప్రోత్సాహం ఇవ్వాలని...తద్వారా విద్యారంగంలో అవకాశాలు పెరుగుతాయని సీఎం అన్నారు. యూనివర్సిటీల్లో అధ్యాపకులు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడానికి కొత్తగా నోటిఫికేషన్ లు ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 48 ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీలు ఉండగా...వీటిలో పరిధిలో 2061 కాలేజీలు, 19.29 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. అయితే అనేక సమస్యలతో ప్రభుత్వ యూనివర్సిటీలలో ప్రమాణాలు పడిపోయాయని సిఎం అన్నారు. వీటిని సరిదిద్ది యూనివర్సిటీలు నేషనల్, ఇంటర్ నేషనల్ స్థాయి ర్యాంకింగ్ సాధించేలా ప్రణాళికలు మొదలు పెట్టాలన్నారు. మారుతున్న కాలానికి, డిమాండ్ కు అనుగుణంగా కోర్సులు, కరికులం మార్చేందుకు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి...దేశ, విదేశాల్లో స్టడీ చేయాలని అన్నారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచే సిలబస్ మార్పులు చేయాలని సిఎం సూచించారు. యూనివర్సిటీ స్నాతకోత్సవాలు ఘనంగా నిర్వహించాలని...వాటి ద్వారా ఒక స్ఫూర్తి విద్యార్థుల్లో తీసుకురావాలని అన్నారు. గ్రాస్ ఎన్ రోల్మెంట్ రేషియో 36 శాతం ఉండగా....2029 నాటికి 60 శాతం పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. స్టూడెంట్స్ సర్టిఫికెట్లు ఆధార్ తో అనుసంధానం చేసి డిజిలాకర్ లో నవంబర్ లోపు చేర్చాలన్నారు. ఫారిన్ యూనివర్సిటీల అనుసంధానంతో విద్యార్థులకు జాయింట్ డిగ్రీ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ప్రస్తుతం యూనివర్సిటీలకు సంబంధించి 8 చట్టాలు అమల్లో ఉన్నాయని...వీటన్నిటి స్థానంలో ఒకే చట్టం తీసుకు రావాలి అనే ప్రతిపాదనలకు సిఎం అంగీకారం తెలిపారు. అలాగే బోర్డు ఆఫ్ గవర్నెన్స్ చైర్ పర్సన్స్ గా ప్రముఖ ఇండస్ట్రియలిస్టులు నియమించే విధానం పాటించాలన్నారు. ఐఐఎం, ఐఐటిలకు ఈ విధానం అమల్లో ఉందని...అదే విధానాన్ని మన రాష్ట్రంలో యూనివర్సిటీల్లో అమలు చేయాలని సిఎం సూచించారు. యూనివర్సిటీ లలో అధ్యాపకుల ఖాళీల భర్తీకి కొత్త నోటిఫికేషన్లు ఇవ్వాలని సిఎం సూచించారు. అధ్యాపకుల పోస్టుల్లో ఖాళీలు పెట్టుకుని నాణ్యమైన విద్యను అందించలేమని....ఏళ్లుగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు. అదే విధంగా పిపిపి పద్దతిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సిఎం నిర్ణయించారు. టాలెంట్ డెవలప్ మెంట్ అండ్ ఎడ్యుకేషన్, ప్రమోట్ స్టార్ట్ అప్ ఎకో సిస్టం, రీసర్చ్ అండ్ డవలప్మెంట్, గవర్నెన్స్ అండ్ ఎథిక్స్ వంటి అంశాల ప్రాతిపదికన యూనివర్సిటీ ఏర్పాటు జరగాలన్నారు. రాజధాని నిర్మాణంలో నవనగరాల్లో భాగంగా అమరావతిలో ఏర్పాటు చేయదలచిన స్పోర్ట్స్ విలేజ్ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా చూడాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కేజీ నుండి పీజీ వరకు కరికులం మార్చాల్సి ఉందని...దీని కోసం విద్యారంగ నిపుణలతో కమిటీ వేసి వచ్చే యేడాది నుండే కొత్త కరికులం అమల్లోకి రావాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ముగిసేంత వరకు ప్రవేశాలు, పరీక్షల నిర్వహణ వంటి అంశాలకు సంబంధించి అకడమిక్ క్యాలెండర్ ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి, వాటి ప్రతిష్టను దెబ్బతీసిందని, ఇప్పుడు సమూలంగా మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకతకు పెద్దపీట వేసేలా వైస్ ఛాన్సలర్ల ఎంపిక ఉండాలన్నారు. విద్యా ప్రమాణాలతో పాటు ఇతర అంశాలతో విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్ కు 5 ఏళ్ల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలో కెరీర్ కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వారి ప్రతిభను బట్టి కెరీర్ ప్లాన్ చేసుకునేలా మార్గదర్శకాలు అందించవచ్చన్నారు. ఈ సమీక్షలో మంత్రి నారా లోకేష్, అధికారులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల్లో సామాన్య కార్యకర్తలకు పెద్దపీట

- పార్టీ కేడర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు అగ్ర తాంబూలం
- సామాజిక సమతూకంతో తొలి విడత నామినేటెడ్ పదవులు

**అమరావతి:,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తాజాగా ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో టిడిపి అధిష్టానం అసలు సిసలైన కార్యకర్తలకు అగ్ర తాంబూలం ఇచ్చింది. తొలివిడతగా ప్రకటించిన 99 మందితో నామినేటెడ్ పదవుల్లో బీసీ, ఎస్సీ, మైనార్టీ, ఎస్టీ లకు పెద్ద పీట వేసింది. వీరితోపాటు 6 గురు యూనిట్ ఇంఛార్జ్ లకు పదవులు లభించాయి. మొత్తం పదవుల్లో 20 కార్పొరేషన్లు కు ఛైర్మెన్లు, ఒక కార్పొరేషన్ కు వైస్ ఛైర్మెన్, వివిధ కార్పొరేషన్ల సభ్యులను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ప్రకటించిన 99 పదవుల్లో యువతకు ప్రాధాన్యత ఇచ్చారు. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పదవులు కట్టబెట్టారు. సామాజిక సమతూకం పాటిస్తూ సోషల్ ఇంజనీరింగ్ తో తొలి విడత ప్రకటించిన పదవులపై పార్టీ క్యాడర్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. రఘురామ కృష్ణంరాజు కోసం సీటు త్యాగం చేసిన అప్పటి సిటింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజుకు కీలకమైన ఏపీఐఐసీ చైర్మన్ పదవి లభించింది. మాజీ ఎంపీ, బిసి నేత కొనకళ్ళ నారాయణరావుకు కీలకమైన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ పదవి లభించింది. అలాగే యువగళం పాదయాత్రలో వాలంటీర్స్ కోఆర్డినేటర్ గా పనిచేసిన అనిమిని రవి నాయుడుకు శాప్ చైర్మన్ పదవి, మంగళగిరిలో పార్టీ విజయం కోసం కృషి చేసిన సీనియర్ బీసీ నేత నందం అబద్దయ్యకు పద్మశాలి కార్పొరేషన్, ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన మాజీమంత్రి పీతల సుజాతకు వినియోగదారుల కౌన్సిల్ చైర్మన్, మాదిగ సామాజిక వర్గ ప్రముఖుడు పిల్లి మాణిక్యాలరావుకు లెదర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవులు లభించాయి. పొత్తు కారణంగా సీటు కోల్పోయిన అనకాపల్లికి చెందిన పేలా గోవింద్ సత్యనారాయణకు అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవితో న్యాయం చేశారు. ఉత్తరాంధ్ర పార్టీ కోఆర్డినేటర్ గా పనిచేసిన దామచర్ల సత్యకు కీలకమైన మారిటైం బోర్డు చైర్మన్ పదవి లభించింది. రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యసాధనలో కీలకం కానున్న సీడాప్ చైర్మన్ పదవిని సీనియర్ నేత గునుపాటి దీపక్ రెడ్డికి ఇచ్చారు. పొత్తు కారణంగా సీటు కోల్పోయిన నెల్లిమర్లకు చెందిన బీసీ నేత కర్రోతు బంగార్రాజుకు మార్క్ ఫెడ్ చైర్మన్ పదవితో న్యాయం చేశారు. ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు, బీసీ నేత నూకసాని బాలాజీకి కీలకమైన టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించింది.

## లౌకిక వాదం వన్ వే కాదు టూ వే

- సనాతన ధర్మానికి భంగం వాటిల్లితే కచ్చితంగా మాట్లాడతాము
- సనాతన ధర్మ పరిరక్షణకు ప్రాణాలిచ్చేందుకైనా సిద్ధం
- సనాతన ధర్మానికి హాని కలిగితే హిందువులందరూ కలసికట్టుగా మాట్లాడాలి... మౌనం మంచిది కాదు
- లడ్డూ అపవిత్రంపై వైసీపీవాళ్ళ మాటలు మరింత వేదన కలిగిస్తున్నాయి
- తప్పును ఒప్పుకోకుండా బుకాయింపులతో కాలం గడపాలని చూస్తున్నారు
- ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా విజయవాడ కనుకదుర్గమ్మ ఆలయంలో శుద్ధి కార్యక్రమం
- కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ పశ్చిమ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో అపవిత్రం జరిగితే వైసీపీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నా'రని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. జగన్ నియమించిన టీటీడీ బోర్డులో తప్పు జరిగిందని ల్యాబ్ రిపోర్టులతో సహా విషయం బయటకు వచ్చినా దబాయింపు చేయడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. తప్పు జరిగినప్పుడు దానికి ప్రాయశ్చిత్తం చేసుకుంటామని మాట్లాడాలి లేదా అప్పటి బోర్డులో ఉన్న అధికారులు, బోర్డు సభ్యులు ప్రమేయం మీద మాట్లాడాలి.. అంతేగాని ఇష్టానుసారం మాట్లాడడం సరికాదన్నారు. సనాతన ధర్మానికి భంగం వాటిల్లితే హిందువులంతా కలసికట్టుగా మాట్లాడాలని.. మౌనం వహిస్తే ... ఆ మౌనం మన భవిష్యత్తు తరాలను నాశనం చేస్తుందని హెచ్చరించారు. ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా మంగళవారం విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయం మెట్లను కడిగి శుభ్రం చేశారు. పసుపు రాశారు. కనక దుర్గమ్మవారి దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "అన్ని మతాలు, అన్ని ధర్మాలు, అన్ని విశ్వాసాలను సమానంగా గౌరవించే నేల మనది. కోట్లాది మంది హిందువులు పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ అపవిత్రం అయితే వైసీపీ నాయకులు బాధ్యతరాహిత్యంగా మాట్లాడుతున్నారన్నారు. గతంలో దుర్గగుడిలో వెండి సింహాలు మాయమైన సందర్భంగా ఆ విషయాన్ని అప్పటి వైసీపీ నాయకులు అవహేళన చేస్తూ మాట్లాడారన్నారు. ఆ వెండి సింహాలతో మేడలు, మిద్దెలు కట్టుకుంటామా అంటూ మాట్లాడడం చాలా బాధ కలిగించిందన్నారు. ఆ రోజు మాట్లాడింది క్రైస్తవులో, మరొకరో కాదు. చేతులకు తాళ్ళు కట్టుకొని, బొట్లు పెట్టుకొనే హిందువులే. తప్పు జరిగినప్పుడు తప్పు జరిగిందని ఒప్పుకోండి. లేకపోతే సంబంధం లేదని చెప్పండి. అంతే తప్ప సనాతన ధర్మంపై ఇష్టానికి మాట్లాడితే ఊరుకునేది లేదనీ డిప్యూటీ సీఎం హెచ్చరించారు.

**వైసీపీ పాలనలో వందల ఆలయాలు ధ్వంసం..** వైసీపీ హయాంలో వందలాది ఆలయాలను ధ్వంసం చేశారన్నారు. దేవతల విగ్రహాలను అపవిత్రం చేశారు. రామ తీర్థంలో రాముడి విగ్రహానికి శిరచ్ఛేదం చేస్తే సంయమనం పాటించాను తప్ప సత్తా ఉన్నా రోడ్డు మీదకు రాలేదు. ఈ దేశంలో సెక్యులరిజం అనేది వన్ వే కాదు. రెండు వైపుల నుంచి ఉండాలి. ఇతర మతాల ఆచారాలకు, సంప్రదాయాలకు విఘాతం కలిగితే ఎలా స్పందిస్తున్నారో హిందువుల మనోభావాలకు, ఆచారాలకు, సంప్రదాయాలకు, ధర్మాలకు విఘాతం కలిగినా అంతే స్థాయిలో స్పందించాలన్నారు. ఈ దేశంలో అన్ని మతాలకు సమాన హక్కులున్నాయి. నేను అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాను. తిరుమల ఘటన లాంటి ఘటన ఏ మసీదులోనో, చర్చిలోనో జరిగితే ఇలానే మాట్లాడతారా? ఇస్లాం మీద గొంతెత్తితే రోడ్ల మీదకు వచ్చి కొడతారని భయం. వారి ఓట్లు పోతాయని భయమన్నారు .సున్నితాంశాలపై నటుడు ప్రకాశ్‌రాజ్ విషయం తెలుసుకుని మాట్లాడాలి. ఆయన నాకు మంచి మిత్రుడు. ఆయనపై ఎంతో గౌరవం ఉంది. అయితే సనాతన ధర్మానికి, పవిత్రతకు భంగం కలిగినప్పుడు మాట్లాడడం కూడా తప్పే అన్నట్లు చెబితే ఎలా..? ఇదే తప్పు ఓ మసీదుకు లేదా చర్చికి జరిగితే ఇలాగే మాట్లాడతారా..? దేశంలో హిందువులకు ఏం జరిగినా సరే మాట్లాడే హక్కు ఉండకూడదా.? మా హిందూ దేవతలపై ఇష్టానుసారం వ్యంగ్యంగా మాట్లాడుతూ, వారిపై రకరకాల జోకులు వేస్తుంటే మేము చూస్తూ ఊరుకోవాలి.. మా మనోభావాలు దెబ్బ తిన్న నోరు మూసుకొని ఉండాలి అనడం ధర్మమేనా..? ఇదేనా మీరు చెబుతున్న లౌకికవాద ధర్మం. ప్రకాశ్ రాజ్ కాదు ఆయనతోపాటు అందరికీ చెబుతున్నా.. విమర్శలకు ముందు ఏం జరిగిందో తెలుసుకోండి. ఒకటికి వందసార్లు ఆలోచించి మాట్లాడండి. సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదనీ హెచ్చరించారు. సాటి హిందువులను తోటి హిందువులు తూలనాడడం మానుకోవాలి. హిందువులంతా సనాతన ధర్మానికి ఏ మాత్రం విఘాతం కలిగినా కలిసికట్టుగా ముందుకు రావాలి. భవిష్యత్తు తరాలకు సనాతన ధర్మాన్ని అందించాల్సిన బాధ్యత మనపై ఉంది.

## సృజనాత్మకతకు అంతరిక్షమే హద్దు

- స్పేస్ టూన్ : కార్టూన్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న ఇస్రో చైర్మన్ సోమనాథ్, మంత్రి జూపల్లి




**హైదరాబాద్,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** సృజనాత్మకతకు అంతరిక్షమే హద్దని, ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ అన్నారు. రవీంద్రభారతీలో తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో తెలుగు రీజియన్ మళయాళీ అసోసియేషన్ , హైదరాబాద్ ఫోరమ్ ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో స్పేస్ టూన్ పేరిట కార్టూన్ ఎగ్జిబిషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ కలిసి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ జానపద గిరిజన కళారూపాల సంప్రదాయంలో గుస్సాడీ, డప్పు కళాకారుల విన్యాసాలతో సోమనాథ్ కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ.. యువకుడిగా ఉన్నప్పుడు తాను కార్టూన్లు వేసేవాడనని, తనకు కార్టూనిస్ట్ లు అన్న కార్టూన్ లో ఉండే చమత్కారం అన్న ఎంతో ఇష్టమని అన్నారు. ప్రఖ్యాత కార్టూన్ సిరీస్ టిన్ టిన్ లో వేసిన స్పేస్ షిప్ కార్టూన్ తనను ఎంతో ఆశ్చర్యపరిచేదని , ఇప్పుడుభారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) కు అధినేత కావడం ఆనందంగా ఉందని చెప్పారు. భారతదేశం అతి తక్కువ కాలంలో, అతి తక్కువ బడ్జెట్ తో విజయాలు సాధిస్తుందని, దానికి కారణం మన సైంటిస్టులే అని.. విక్రం సారబాయ్ తో మొదలెపెట్టిన ప్రస్థానం ఇప్పుడు చంద్రయాన్ 3 వరకు ఎంతో ప్రగతి సాధించిందని తెలిపారు. కొత్తగా ఈ రంగాన్ని ఎంచుకునే వారికి సహకారం, ప్రోత్సాహం అందించి కొత్త కార్టూనిస్టులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత సీనియర్ కార్టూనిస్ట్ లపై ఉందని వ్యాఖ్యానించారు. స్పేస్ థీమ్ తో కార్టూన్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన భాషా, సాంస్కృతిక శాఖను ఈ సందర్భంగా అభినందించారు. అంతరిక్ష పరిశోధనకు సంబంధించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సోమనాథ్ సమాధానిమిచ్చారు. అంతకు ముందు మంత్రి జూపల్లి మాట్లాడుతూ... కార్టూన్ అంటే మూడక్షరాలే. కానీ.. ఆ కార్టూన్‌లో కనిపించే మూడు గీతల్లోనే ముప్పై అర్థాలు దాగి ఉంటాయన్నారు. కార్టూన్లు–ఆలోచింపజేస్తాయని అందుకే కార్టూన్లంటే అందరికీ ఇష్టమేనని, కార్టూన్ అసామాన్యులనే కాదు, సామాన్యులను కూడా ప్రభావితం చేయగల కళ అని అభిప్రాయపడ్డారు. ప్రముఖ కార్టూనిస్టులు కె. శంకర్ పిళ్ళై, ఆర్‌కె లక్ష్మణ్, ఇ.పి. ఉన్నీ లాంటి ఎందరో కార్టూనిస్టులు కార్టూన్ రంగాన్ని సుసంపన్నం చేసారని తెలిపారు. సమకాలీన రాజకీయాలపై ఆర్కే లక్ష్మణ్ కార్టూన్లు చాలా కటువుగా ఉండేవని చెప్పారు. ప్రస్తుతం అన్ని కళాకారులతో పాటు కార్టూనిస్టులకు కూడా కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ ఉందని, అందుకే తెలంగాణ ప్రభుత్వం కార్టూనిస్టులను కూడా సగౌరవంగా ప్రోత్సహిస్తూ వస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రం వెంకటేష్, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, CTRMA, TEDS & CLIC అధ్యక్షులు లిబి బెంజమిన్, కేరళ కార్టూన్ అకాడమీ చైర్మన్ సుధీర్ నాథ్, హైదరాబాద్ ఫోరమ్ ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్, కార్యదర్శి మృత్యుంజయ్, కార్టూనిస్టులు సుభాని, నర్సిం, వెంకటేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## లారీల యజమానులతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం

- ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా



**అమరావతి,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ఉచిత ఇసుక రవాణాకు సంబంధించి లారీల యజమానులు ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయు. ప్రభుత్వం నిర్దేశించిన విధానంలోనే రవాణా కార్యకలాపాలు నిర్వహించేందుకు వారు అంగీకరించారు. మంగళవారం సచివాలయంలోని గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా సమక్షంలో చర్చలు నిర్వహించారు. గనుల , భూగర్భ శాఖ సంచాలకులు ప్రవీణ్ కుమార్ లారీ యజమానుల సంఘాలతో ఉదయం నుండి పలు ధఫాలుగా చర్చలు జరిపి, వారి అనుమానాలను నివృత్తి చేసారు. అనంతరం వారిని సచివాలయానికి తీసుకు వచ్చారు. ప్రధానంగా ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం కోసం లారీ యజమానులకు డిపాజిట్, అఫడవిట్ విధానం ప్రవేశ పెట్టగా, దాని నుండి మినహాయించాలని వారు కోరారు. దానికి ప్రభుత్వ పక్షాన మంత్రి రవీంద్ర అంగీకరిస్తూ దాని స్థానంలో రిజిస్ట్రేషన్ విధానం అమలు అవుతుందన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలు పాటించవలసిందేనని, ఇందుకు అవసరమైన సవరణ మార్గదర్శకాలను బుధవారం జారీ చేస్తామన్నారు. అయితే రవాణా వ్యవహారాలు ఆటంకం కలుగరాదన్నారు. జిపిఎస్ అధారిత విధానం తప్పనిసరిగా అమలు చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన రవాణ చార్జీలను పాటించాలని, రిజిస్టేషన్ తప్పనిసరని ముఖ్యమంత్రి ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసారన్నారు. ముఖ్యమంత్రి విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నూతన విధానానికి అంకురార్పణ చేసారన్నారు. యాప్ ద్వారా మాత్రమే ఎగుమతి అనుమతులు మంజూరు అవుతాయని ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేసారు. తొలుత ప్రభుత్వ ఆలోచనా ధోరణికి అనుగుణంగా లారీ యజమానులు వ్యవహరించాలని సూచించారు.

## వరద బాధితులకు నేడు పరిహారం చెల్లింపు

- విజయవాడ కలెక్టరేట్ లో పరిహారం చెల్లింపును ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు



**అమరావతి,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు తీవ్రంగా నష్టపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం పరిహారం విడుదల చేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ కలెక్టరేట్ నుంచి బాధితులకు ఈ పరిహా రాన్ని నేరుగా వారి ఖాతాల్లోకే జమ చేయనున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, బుడమేరు వరదలకు విజయవాలోని పలు ప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్రంగా నష్టపో యారు. మొత్తం 16 జిల్లాల్లో ఆస్తులకు, పంటలకు నష్టం జరిగింది. విజయవాడ మునుపెన్నడూ చూడని వరదలకు అతలాకుతలం అయ్యింది. దీంతో 10 రోజులు పాటు విజయవాడ కలెక్టరేట్‌నే సీఎం సచివాలయంగా మార్చుకుని యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు అందేలా యంత్రాన్ని చంద్రబాబు నడిపించారు. అలాగే నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందజేయడానికి ప్రభుత్వం ఎన్యుమరేషన్ పూర్తి చేసింది. బాధితులకు నష్ట పరిహారం ప్యాకేజీని సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించారు. ఈ ప్యాకేజీ ప్రకారం వరదల్లో నష్టపోయిన బాధితులకు పరిహారాన్ని ముఖ్యమంత్రి రేపు విడుదల చేయనున్నారు. అర్హులైన బాధతులందరికీ నేరుగా వారి ఖాతాల్లోనే ప్రభుత్వం పరిహారం డబ్బులు జమ చేయనుంది. వరదల్లో నష్టపోయిన వాహనాలకు బీమా చెల్లింపు కార్యక్రమం కూడా ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## వైకాపాకు మరో షాక్

- రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య రాజీనామా



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** వైకాపాకు మరో బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఆర్. కృష్ణయ్య తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను సోమవారం రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేశారు. కృష్ణయ్య రాజీనామాను ఆమోదిస్తున్న ట్టు రాజ్యసభ ఛైర్మన్ మంగళవారం ప్రకటించారు. పదవీ కాలం ఇంకా నాలుగేళ్లు ఉండగానే ఆర్.కృష్ణయ్య రాజీనామా చేశారు. తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని, అందుకే ఎంపీ పదవికి రాజీనామా చేసినట్టు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఇటీవలే రాజ్యసభ సభ్యత్వాలకు బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

**బీసీ ఉద్యమం బలోపేతానికే రాజీనామా: కృష్ణయ్య..** "ఇంకా నా పదవీ కాలం నాలుగేళ్లు ఉంది.. అయినప్పటికీ బీసీ ఉద్యమం కోసం త్యాగం చేశా. తెలంగాణలో బీసీల ఉద్యమం బలోపేతం చేయాలని కొద్ది నెలలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. బీసీ రిజర్వేషన్‌లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది.. 9 నెలలు గడిచినా పెంచలేదు. ఇప్పుడు ఉద్యమం పతాక స్థాయికి చేరుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం పెంచాలి, చట్ట సభల్లో కూడా రిజర్వేషన్ పెంచాలి. రాజకీయాలకు అతీతంగా ఉంటా. బీసీ డిమాండ్లతో ఏ పార్టీ మద్దతు ఇస్తే.. ఆ పార్టీ మద్దతు తీసుకుంటా" అని ఆర్.కృష్ణయ్య తెలిపారు.

**11 నుంచి పతనం దిశగా...** రాష్ట్రానికి సంబంధించి రాజ్యసభలో మొత్తం 11 స్థానాలున్నాయి. 2019లో రాష్ట్రంలో వైకాపా అధికారంలోకొచ్చాక మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో మొత్తం 11 స్థానాలనూ వైకాపా సాధించింది. సంఖ్యాబలం పరంగా రాజ్యసభలో నాలుగో అతిపెద్ద పార్టీగా నిలిచింది. 'రాజ్యసభలో వందశాతం గెలిచాం. లోక్‌సభ, అసెంబ్లీలోనూ తెదేపాను జీరో చేస్తాం..' అంటూ అప్పట్లో ముఖ్యమంత్రి హోదాలో జగన్, వైకాపా కీలక నేతలు బీరాలు పలికారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఘోర పరాజయం తరువాత ఆ పార్టీ నుంచి వలసలు మొదలయ్యాయి.

# దేవస్థానం ఈవోగా వీర్రాజు బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలోని పేరెన్నికగన్న శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయయానికి కార్యనిర్వహణాధికారి (ఇఓ)గా ఉండవిల్లి వీర్రాజు చౌదరి మంగళవారం దేవస్థానంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఉండవల్లి చింతలూరు నూకాంబిక దేవస్థానం ఇవోగా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి వచ్చారు. ఈయన ఇంతకుముందు కాకినాడ రూరల్ సర్పవరం బావన్నారాయణ స్వామి దేవస్థానం, కాకినాడ భానుగుడి దేవస్థానంలకు ఇఓగా బాధ్యతలు నిర్వహించారు. ఉండవిల్లి రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యనిర్వాహనాధికారుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ పనిచేసిన సిహెచ్ విజయభాస్కర్ రెడ్డి కాకినాడ సంత చెరువు కనకదుర్గమ్మ దేవస్థానమునకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఉండవిల్లి వీర్రాజు మాట్లాడుతూ రానున్న దసరా వేడుకలకు అమ్మవారి జాతర మహోత్సవాలు పటిష్టమైన ఏర్పాట్ల మధ్య భక్తులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహిస్తానని ఉండవిల్లి చెప్పారు.

# బదిలీపై వెళుతున్న రెవెన్యూ ఉద్యోగులకు సత్కారం



**పెడన,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళుతున్న రెవెన్యూ అధికారులను ఘనంగా సత్కరించారు. డిప్యూటీ తాసిల్దార్ పూర్ణచంద్రరావు బంటుమిల్లికి రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పేపేటి సత్యనారాయణ బందరుకు ఎలక్షన్ డీ టీ కల్పన బందరు తూర్పుకు సీనియర్ అసిస్టెంట్ శ్యామ్ బందరు ఆర్ఐగా బదిలీపై వెళుతున్నారు. ఈనేపథ్యంలో మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు వీఆర్ఏలు వీరిని సత్కరించారు. అసోసియేషన్ నాయకులు పరసా గోవిందరాజులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# చరిత్ర అధ్యాపకురాలు పామర్తి లీలావతికి సత్కారం





**విజయవాడ, సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** జనసేవ స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో 'అమ్మ పేరు మీద ఒక మొక్క' కార్యక్రమం వేడుకలువిజయవాడ లోని పీబీ సిద్ధార్ధకాలేజీ ఆడిటోరియంలో వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. మాజీ ఆరోగ్యశాఖ మంత్రి, కైకలూరు ఎమ్ ఎల్ ఏ డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, గుంటూరు మాజీ జడ్. పీ చైర్మన్ పాతూరి నాగభూషణం హాజరై ప్రసంగించారు. సెప్టెంబర్ 24 ఎన్. ఎస్. ఎస్ డే సందర్భంగా జనసేవ సమితి అనేకమంది వాలంటీర్లతో కలిసి బుడమేరు వరద చర్యలలో చేపట్టిన వరద సహాయక చర్యలను వక్తలు ప్రశంశించారు. "పర్యావరణ పరిరక్షణ కై మొక్కలు నాటుదాం "గ్రీన్ ప్లానెట్" అంశాలపై వ్యాసరచన, పెయింటింగ్, వక్తృత్వ పోటీలను విజయవాడ పరిసర ప్రాంత కాలేజీలలో పోటీలను నిర్వహించారు. పోటీలలో పాల్గన్న విద్యార్ధులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందచేశారు. శరత్ ఐఏఎస్ అకాడమీ ప్రిన్సిపాల్ శరత్చంద్ర, ఇస్కాన్ విజయవాడ అధ్యక్షులు చక్రధర్ స్వామి (ఐఐటియన్) ప్రోగ్రాం కో ఆర్డినేటర్, పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు పామర్తి లీలావతిని చక్రధర్ స్వామి శాలువా కప్పి సత్కరించి, మెమెంటో అందచేశారు.

# తాను మరణిస్తూ...కొందరికి ఊపిరి

● తల్లిదండ్రుల అంగీకారంతో అవయవదానం



**కాకినాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** తాను చనిపోతూ తన అవయవాలతో కొందరికి ఊపిరి పోశాడు ఒక విద్యార్థి.పుట్టెడు దుఃఖంలో సైతం కుమారుడి అవయవదానానికి అంగీకరించి.. తల్లిదండ్రులు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం తోకలపూడికి చెందిన పోలిశెట్టి రేవంత్ శ్రీమురహరి(19),మరో యువకుడితో కలిసి విశాఖపట్నంలో పరీక్ష రాయ దానికి వెళ్తూ కాకినాడ జిల్లా తుని మండలం యర్రవరం వద్ద ఈ నెల 21న ప్రమాదంలో గాయపడ్డారు. అతడిని కాకినాడ అపోలో ఆస్పత్రికి తరలించారు. డిపార్ట్మెంట్ చీఫ్ డాక్టర్ ఎంవీ కిరణ్ కుమార్,న్యూరాలజిస్టు డాక్టర్ శివ రామ గాంధీ వైద్య చికిత్స అందించినప్పటికీ బ్రెయిన్ డెడ్ గా నిర్ధారించారు.అనంతరం తల్లి దండ్రులు నాగపుష్ప, సుబ్రహ్మణ్యానికి అవయవ దానంపై అవగాహన కల్పించడంతో ఇందుకు సమ్మతించారు. వెంటనే కిడ్నీలు, లివర్ దానం కోసం జీవన్దాన్ వెబ్సైట్లో రిజిస్టర్ చేయడంతో ఒక కిడ్నీని కాకినాడ అపోలో ఆస్పత్రికి,మరో కిడ్నీని విశా ఖ పట్నం కేర్ ఆస్పత్రికి, లివర్ ను షీలా నగర్ కిమ్స్ ఆస్ప త్రికి కేటాయించారు. కాకినాడ అపోలో హాస్పిటల్స్ లో ఆర్గాన్ హార్వెస్టింగ్ చేయడానికి నిర్ణయించారు. ఇక్కడి నుంచి అవయవాలు తరలించేందుకు కాకినాడ జిల్లా ఎస్పీ సహకారం తీసుకున్నారు. కళ్లను బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు దానం ఇచ్చారు. ఈ అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సలు ప్రముఖ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ జీవీ రావు ఆధ్వర్యంలో యూరాలజిస్టులు డాక్టర్ కరుణాకర్ రెడ్డి,డాక్టర్ జంజ్యం మణికంఠన్, నెఫ్రోలోజిస్టు డాక్టర్ చట్లపల్లి అనిల్ కుమార్, అనస్తీషియా వైద్యులు ప్రగడ నాగేశ్వరరావు, శర్మిష్ట ప్రాణిగ్రాహి టీం సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అపోలో యూనిట్ సీఈఓ ఐవి .రమణ, యూనిట్ మార్కెటింగ్ హెడ్ అంజిబాబు ,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

# మహిళా ఉద్యోగినిపై సహోద్యోగి లైంగిక వేధింపులు

● బాధితురాలుకు న్యాయం చేయాలి ● భాజపా నాయకుడు మాలకొండయ్య



**కాకినాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ఐసిడిఎస్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగిపై సహ ఉద్యోగి లైంగిక వేధింపులు చేస్తున్నా ఆధారాలు లేవని తప్పుడు నివేదికలతో ఉన్నతాధికారులను మభ్య పెట్టడం జరుగుతుందని బిజెపి సీనియర్ నాయకులు మాల కొండయ్య ,బాధితురాలు విషభా తెలిపారు. ఐసిడీఎస్ కార్యాలయంలో సోషల్ వర్కర్ గా పనిచేస్తున్న విషభాను తోటి ఉద్యోగి చదలవాడ వెంకట్రావు లైంగిక వేధింపులు చేస్తున్నారని ఉన్నతాధికారులకు ఆరోపించిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని భాజపా సీనియర్ నాయకులు మాలకొండయ్య,బాధితురాలు విషభా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం భాజపా నాయకుడు మాల కొండయ్య గృహంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు..విష భా మహిళా ఉద్యోగిని లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలుకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అయితే జిల్లా కలెక్టరు సూచన మేరకు ఒక కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టడం జరిగింది విచారణ చేపట్టడం జరిగిందని,విచారణలో లైంగిక వేధింపులు సంబంధించి ఆధారాలు చూపెట్టాలని లేని పక్షంలో లైంగిక వేధింపులు జరగలేదని నివేదికను ఇవ్వడం జరిగిందన్నారు.మహిళలకు పనిచేసే కార్యాలయంలోని మహిళలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగులో చేరినప్పుడు నుండి ఆమెపై లైంగిక వేధింపులు చేయడం జరిగిందన్నారు.నాలుగు గోడల మధ్య జరిగిన సంఘటనకు సంబంధించి ఆమె వద్ద ఎలాంటి ఆధారాలు ఉంటాయని ఆయన ప్రశ్నించారు. ఉన్న అధికారులు ఆమెకు న్యాయం చేయకపోతే భారతీయ జనతా పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ వ్యవహారంపై ప్రభుత్వం సిఐడి అధికారులతో విచారణ చేపట్టాలని కోరారు.

# వైసిపి ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేశారు

● నడుపూరు సభలో స్పష్టం చేసిన కాగిత.. బూరగడ్డ





**పెడన,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేసినట్టుగానే భావిస్తున్నామని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. పెడన మండలం నడుపూరు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నాడు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద నిప్పులు చెరిగారు. రైతులకు తీవ్ర అన్యాయం చేసే ల్యాండ్ టైటిలింగ్ విధానం ప్రవేశ పెట్టడం ద్వారా జగన్ ఘోరమైన తప్పిదం చేసారని అన్నారు. పాస్ పుస్తకాల మీద జగన్మోహన్ రెడ్డి ఫోటోలను వేయించుకోవడం కూడా అంతే తప్పన్నారు. ప్రజల సొంత ఆస్తి మీద ఆయన బొమ్మలేంటి అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కృష్ణప్రసాద్ అన్నారు. చంద్రబాబు నాయుడు స్టేట్స్ మెన్ అని వ్యాస్ కితాబు ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు 11 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారి పనులకు నాయకులు శంకుస్థాపన చేశారు. నేతలను శాలువాలతో స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు వివిధ సమస్యలను శాసనసభ్యుని దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బూరగడ్డ కిషన్ తేజ జడ్పిటిసి అర్జ వెంకట నగేష్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుడిసెవ రామారావు మండల టిడిపి అధ్యక్షుడు శలపాటిప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ జనసేన కౌన్సిలర్ మట్టా నాగ పావని నడుపూరు టిడిపి నాయకులు పరసా వెంకటేశ్వరావు (చిన్నా) కన్నెపోటి సాయికిరణ్ సర్పంచ్ చీర్లఅనూష l.కృష్ణంరాజు నడుపూరు మాజీ సర్పంచ్ లు వేణు రాజనాల గౌతమ్మోహన్ రావు మండల జనసేన అధ్యక్షుడు ఊచా వెంకయ్య ఉపాధ్యక్షుడు చీర్ల నవీన్ కృష్ణ నందమూరు మాజీ సర్పంచ్ పరసా రాంబాబు చెన్నూరు కూటమి నాయకులు పండ్రాజు లక్ష్మణ పండ్రాజు హరిబాబు యర్రం శెట్టి దేవేంద్రప్రసాద్ నందిగామ ఉపసర్పంచ్ కాగిత లక్ష్మీ నాగేశ్వరావు పామర్తి వెంకటేశ్వరావు యరగాని వీరరాఘవులు క్రోవి వాయునందనరావు సమ్మెట రాంబాబు గాజుల భార్గవ్ కాగిత రవి అనగాని అంకాలరావు ఎంపీడీవో రెడ్డయ్య ఈఓఆర్డి జయరాముడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సుపరిపాల అందించడమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే పంతం నానాజీ





**కాకినాడ రూరల్,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** సుపరిపాలన అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ధ్యేయమని వారి అడుగు జాడల్లో నియోజకవర్గం అభివృద్ధికి చేయడం జరిగిందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనే పేరుతో 100 రోజుల పరిపాలనను ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "ప్రజా వేదిక" ు సంక్షోభంలోను సంక్షేమం ు కార్యక్రమంలో ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కరప మండలం, కరప గ్రామం శ్రీ చిరంజీవి కళ్యాణ మండపం నందు ఇది "మంచి ప్రభుత్వం" అనే పేరుతో 100 రోజుల పరిపాలనలో రాష్ట్ర ఎన్ డిఎ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రత్యక్షంగా ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "ప్రజా వేదిక" కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ కరప గ్రామంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, తీసుకున్న నిర్ణయాలు,సాధించిన ప్రగతి గురించి ప్రజలకు వివరించారు. రైతాంగానికి డ్రైనేజీ వ్యవస్థను అధునికరించడం (గుర్రపు డెక్క పూడిక తీత) పనులు త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం తీసుకున్న చర్యలు చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రతి గ్రామ పంచాయితీలో గల 114 ఒహెచ్ ఎస్ఆర్ నీళ్ళ ట్యాంక్ లను శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేయడం. విభిన్న ప్రతిభావంతులకు (దివ్యాంగులకు) అవసరమగు ఉపకరణాలు కొరకు చేపట్టిన ప్రతిపాదనలు. నెలలో రెండు సార్లు జనవాణి కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రజల దగ్గర నుంచి అర్జీలు స్వయంగా స్వీకరించడం. మెరుగైన విద్యావ్యవస్థ కొరకు మంచి నాయకత్వంతో పాఠశాల విద్య కమిటీ ఏర్పాటు కార్యక్రమం. మూగజీవులకు కూడా మెరుగైన వసతి కొరకు క్యాటిల్ షెడ్స్ 75 షెడ్లు సుమారు రూ.1 కోటి 60 లక్షల వ్యయంతో మంజూరు,వ్యవసాయ పొలాలకు వెళ్లే పుంత రోడ్లు, గ్రామాలకు అనుసంధానం చేయుటకు డబ్ల్యూఎమ్ రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం (11 కోట్ల రూపాయలతో ఉపాధి హామీ) నియోజకవర్గంలోని అన్ని శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు ఏర్పాట్లు చేయడం. విలీన గ్రామాల సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు అలాగే విలీన గ్రామాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం. దీపావళి పండుగకు కానుకగా వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం అమలు చేయడం. రూ 30 లక్షలతో నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నీరు, టాయిలెట్ల సౌకర్యం ఏర్పాటు దిశగా అడుగులు. ఇటువంటి చేసిన మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, తీసుకున్న నిర్ణయాలను గురించి వివరించారు. అనంతరం కరప గ్రామంలో ఇంటికి వెళ్ళి ఇది మంచి ప్రభుత్వం పోస్టర్ ను అతికించి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు,సాధించిన ప్రగతి గురించి ప్రత్యక్షంగా ప్రజలకు వివరించారు.ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో సంభందిత శాఖల అధికారులు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు ,టీడీపీ కాకినాడ రూరల్ కో-ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు, కో కో-ఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ, నురుకుర్తి వేంకటేశ్వర రావు, పెంకె శ్రీనివాస్ బాబా, చప్పిడి వేంకటేశ్వర రావు , గ్రామ సర్పంచ్ ఆశా జ్యోతి, జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బండారు మురళీ,టీడీపీ మండల అధ్యక్షులు దేవు వెంకన్న, జనసేన పార్టీ నాయకులు బోగిరెడ్డి కొండబాబు,కరప గ్రామ పార్టీ అధ్యక్షులు హరి ప్రసాద్ , రాష్ట్ర జనసేన పార్టీ సహాయ కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్ , యాళ్ల పండు,ముద్రగడ రమేష్ , ప్రకాశ్ గౌడ్ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు,జన సైనికులు,వీర మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్ఏ డెమోక్రటిక్ రూ.13.76 లక్షలు ఆర్థిక సహాయం

● వరద బాధితులకు అండగా నిలిచిన ప్రైవేటు పాఠశాలల సంఘంకు అభినందనలు ● ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పిలుపునకు స్పందించి వరద బాధితుల్ని ఆదుకునేందుకు ముందుకొస్తున్న వారందరికీ ఎంఎల్ఏ సౌమ్య ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంఎల్ఏ కార్యాలయంలో నియోజకవర్గంలోని నందిగామ, చందర్లపాడు, వీరులపాడు, కంచికచర్ల మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాలల సంఘం సీఎంఆర్ఎఫ్ పేరుతో 13.67 లక్షల విరాళాల చెక్కును ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అందజేశారు.విరాళాలు అందించిన దాతలను తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ , చందర్లపాడు, వీరులపాడు, కంచికచర్ల ఏపీపీఎస్ఏ డెమోక్రటిక్ అధ్యక్షులు వై. రమేష్, కార్యదర్శి మొహ్మద్ మస్తాన్, కోశాధికారి కె. కిరణ్ కుమార్ సభ్యులు కాపా రవీంద్ర, వీరేష్ కుమార్, వేమూరి పూర్ణేష్, పగిడిపల్లి దేవసహాయం, రత్న వినోద్, సరికొండ అఖిల్, పాములపాటి రాంబాబు, రవి, కె. రాంబాబు, కె. జాహేద బేగం, ఫాతిమా మేరీ, స్వప్న, లక్ష్మీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ వైద్యులు గోగినేని కన్నుమూత



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ కు చెందిన సీనియర్ డాక్టర్ గోగినేని భాస్కరరావు ( 87 ) సోమవారం రాత్రి 11-40 గంటలకు విజయవాడ మణిపాల్ హాస్పటల్ లో కన్ను మూశారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గోగినేని గత 56 సంవత్సరాలుగా హనుమాన్ జంక్షన్ లో వైద్యం చేస్తూ ఫ్యామిలీ డాక్టర్ గా ఆయనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారు.భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మంగళవారం హనుమాన్ జంక్షన్ లో ఆయన అంత్య క్రియల్లో పాల్గొని నివాళులర్పించిన వారిలో గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన రావు, స్రవంతి ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్, బాపులపాడు మాజీ సర్పంచ్ కాకాని అరుణ, వేగిరెడ్డి సూర్యనారాయణ, వేగిరెడ్డి బాలాజీ, తుమ్మల సుబ్బయ్య, వేములపల్లి శ్రీనివాసరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి వి రమణ, వీరమాచినేని నాగయ్య, గుండపనేని ఉమా ప్రసాద్, ఆళ్ల గోపాలకృష్ణ, లింగం శ్రీధర్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ సంతాపం వ్యక్తం చేశారు.

# పాప పరిహారం కొరకు ప్రదక్షిణాలు

● బిజెపి సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు



**విస్సన్నపేట,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** కలియుగ వైకుంఠధామమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారి మహా ప్రసాదంలో జంతు సంబంధిత కొవ్వు పదార్థాలను మిళితం చేశారన్న పాపాన్ని పక్షాలన చేసేందుకు పరిహారంగా ప్రదక్షిణలు చేసినట్లు సీనియర్ బిజెపి నాయకులు ఎన్ సూరిబాబు మీడియా సమావేశంలో తెలిపారు.కలగర రామచంద్రపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నట్లుగా ఆయన చెప్పారు. వాస్తవ విషయాలను కేంద్ర నిఘా సంస్థల ద్వారా వాస్తవాలను ప్రతి ఒక్క భక్తునికి తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నామన్నారు.

# రైతులు త్వరగా తిన ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి



**కంచికచర్ల,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** మంగళవారం కంచికచర్ల మండల వ్యవసాయ అధికారి కే విజయ్ కుమార్ కంచికచర్ల మండల పరిధిలోని రైతులు తాము సాగు చేసిన పంటలను వెంటనే ఈ క్రాప్ లో నమోదు చేయించుకోవాలని రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం నకలు తీసుకొని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కే. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ క్రాప్ లో నమోదు కాకపోతే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం అందించే ఇన్పుట్ సబ్సిడీని కోల్పోతారని తెలియజేశారు.

# విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛతా సేవా కార్యక్రమం



**ఏలూరు జిల్లా నూజివీడు,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లి విద్యార్థినీ విద్యార్థులు స్వచ్చతా సేవా కార్యక్రమములో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుని పి. రాధికా రాణి ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త పై పాఠశాల చుట్టుప్రక్కల వారికి, పురవీధులలో ఉన్న షాపుల వారికి అవగాహన కల్పించడం జరిగినది అని తెలిపారు. పాఠశాలలో పరిసరాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలు ఇతర వ్యర్థాలు సుబ్రపరచడం జరిగినది.విద్యార్థినీ విద్యార్తులకు అవగాహన కల్పించడముతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించడం జరుగుచున్నదని తెలిపారు. జీవశాస్త్ర ఉపాధ్యాయనులు మనోహరం , కుమారి తడి చెత్త ,పొడి చెత్తమీద మీద విద్యార్థులకు మరియు గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని రాధికారాణి ఉపాధ్యాయులు మనోహరం, కుమారి, పాఠశాల ఫిజికల్ రవీంద్ర, లైబ్రేరియన్ నారాయణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బ్యాంకింగ్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం



**మైలవరం,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ఇండియా బ్యాంకింగ్ రంగం లో వస్తున్న నవ కల్పనలో భాగంగా స్థానిక డా.లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంకింగ్ సర్టిఫికెట్ కోర్సు ను ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా మైలవరం బ్రాంచ్ సీనియర్ మేనేజ ర్ వి.వంశీకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ఉపన్యసిస్తూ బీకాం విద్యార్థు లు బ్యాంకింగ్ రంగంలో వస్తున్న మార్పు లు 24/7 బ్యాంకింగ్ డిజిటల్ చెల్లింపు లు నెట్ బ్యాంకింగ్ సేవలు మరియు స్మార్ట్ కార్డుల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రంగారావు విద్యార్థులు కామర్స్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను గూర్చి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి ఎం శ్రీనివాసరావు, బోటని విభాగాధిపతి డాక్టర్.జి రాముడు,ఎకనామిక్స్ విభాగా ధిపతి డాక్టర్ షేక్ కరిముల్లా, కామర్స్ సీనియర్ అధ్యాపకులు జి.నారాయణ రావు మరియు కె.శ్యాంసుందర్ తదిత రులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసన

● ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు దిష్టిబొమ్మను దగ్ధం.

● పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్.

● డా బి ఆర్ అంబేద్కర్ కు పాలాభిషేకం చేసి క్షమాపణ చెప్పాలి.



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో మాల మహానాడు అధ్యక్షుడు బేతాళ శరత్ బాబు ఆధ్వర్యంలో మాలలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్యానర్ ను ఏలూరు పాడులో చించేయగా దానిని ఖండిస్తూ హనుమాన్ జంక్షన్ లో మాల మహానాడు నాయకులు, యువకులు హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కోడలిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బైక్ ర్యాలీలో బాపులపాడు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు క్షమాపణ చెప్పాలని ఆయన ఫోటోలను, దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. అనంతరం హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ లో రఘురామకృష్ణం రాజు పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు బేతాళ శరత్ బాబు, సి హెచ్ మంగరాజు, గొల్ల నరేష్ మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే హోదాలో ఉంటూ అనేక మందికి ఆదర్శంగా నిలవాల్సిన రఘురామకృష్ణం రాజు దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా అహంకారంతో అంబేద్కర్ బ్యానర్ ను చించి వేయటం ఘోరమైన చర్య అని ఎమ్మెల్యేగా విజయం సాధించి రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే స్థాయిలో ఉండి అంబేద్కర్ ను అవమానించే విధంగా చేయటం అమానుష చర్య అని తెలిపారు. ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ఎక్కడైతే బ్యానర్ ను చించారో అక్కడే అంబేద్కర్ చిత్రపటానికి పాదాభిషేకం చేసి క్షమాపణ చెప్పాలని లేనియెడల ఈ నిరసన మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ శరత్ బాబు, సిహెచ్ మంగరాజు, గొల్ల నరేష్, పోలిమెట్ల మోజేష్, మాల మహానాడు కృష్ణాజిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొత్తూరు సాగర్, తోకల నాగరాజు, చిన్నం కోటి, దొడ్డి ఉమా, దోనే అశోక్ కుమార్, పండు నాగార్జున, కిన్ను మద్దాల, కత్తులు జాషువా, నత్త చిన్ని, అనిల్, బేతాల సురేంద్ర, బేతపూడి సురేష్, ప్రత్తిపాటి రవితేజ,బట్టు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి -శాసనసభ్యులు గాంధీ



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 24 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ కి చెందిన శివనందుని చైతన్య కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ( సీఎంఆర్ఎఫ్– ఎల్ఓసి ) ద్వారా మంజూరైన 5,00,000 /– ఐదు లక్షల రూపాయలు మరియు మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ కి చెందిన ఈశ్వర్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ( సీఎంఆర్ఎఫ్– ఎల్ఓసి ) ద్వారా మంజూరైన 1,00,000 /– ఒక లక్షల రూపాయలు ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్– ఎల్ఓసి మంజూరి పత్రాలను బాధిత కుటుంబాలకి అందచేసిన పి ఏ సి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవి అని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ యాదవ్,ప్రసాద్,సాంబశివరావు,శ్రీనివాస్,గుమ్మడి శ్రీనివాస్,ప్రసాద్,పురెందర్ రెడ్డి, సైదేశ్వర్,ప్రశాంత్,పూర్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు

# అతి త్వరలో ఉప ఎన్నికలు -క్యాడర్ సిద్ధంగా ఉండాలి -కేటీఆర్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 24 (వార్తాప్రభ):**తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి హాజరై విజయవంతం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు విద్యార్థి నాయకులకు బిఆర్ఎస్ అభిమానులకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారని అతి తొందరలో వచ్చే ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకి సముచిత స్థానం ఇస్తామని ఏలాంటి ఇబ్బందులు ఎదురైన ...పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పైన పోరాటం చేయాలని కేటీఆర్ సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ భగత్ సింగ్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా దెబ్బతినిపోయింది దీంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందికి గురవుతుండడంతో అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 28 లక్షలు మంజూరు చేయించి మంగళవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు కొలన్ హనుమంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పండరి రావు, బల్ రెడ్డి, నాగా రాజు, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, శివ మరియు మహిళ నాయకురాలు అంజలి యాదవ్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ ద్వారా 25 మొబైల్ ఫోన్లు అందజేత జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట సెప్టెంబర్ 24 (వార్తాప్రభ)** మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నందు గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 25 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి తిరిగి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మొత్తం 25 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది వాటి విలువ సుమారు 4.50 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లను బాధితులకు ఈరోజు అప్పగించడం జరిగింది అందుకున్న బాధితులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు.

# అరికెపూడి గాంధీ ఏ పార్టీ లో ఉన్నాడో తెలుసుకో లేని స్థితిలో నియోజకవర్గ ప్రజలు

## – మాజీ కార్పొరేటర్ రంగారావు



**కూకట్ పల్లి,సెప్టెంబర్24 (వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర మాజీ సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ భవన్ లో జరిగిన శేరిలింగంపల్లి ముఖ్య నాయుకుల విస్తృత స్థాయి సమావేశానికి స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. కేటీఆర్ మాట్లాడుతూ మీ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నాడు మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివి ప్రదర్శించి ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకున్నారని మాకేం సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఏమో మా పార్టీ వాళ్ళ జోలికి వస్తే మా వాళ్ళు వెళ్లి ఇంటికి వెళ్లి దాడి చేసిరని ఎమ్మెల్యే ఏమో హైకోర్టు తీర్పు వచ్చిన



తర్వాత భయపడి పీఏసీ చైర్మన్ తీసుకొని నేను బిఆర్ఎస్ లోనే ఉన్నానని మళ్లీ మొన్న జరిగిన సీఎల్పీ మీటింగ్ లో వెళ్లి అటెండ్ అయ్యారని దానికి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆయన నియోజక వర్గములో సీఎల్పీ మీటింగ్ జరిగితే సీఎం ని కలవడానికి వచ్చాడు అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో శేరిలింగంపల్లి నియోజక వర్గం లో డివిజన్ కమిటీలు అన్నీ కూడా వేసి వచ్చే మధ్యంతర ఎమ్మెల్యే ఎలక్షన్స్ కానీ కార్పొరేషన్ ఎలక్షన్ లో గాని బిఆర్ఎస్ పార్టీని గెలిపించే విధంగా కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. మీరు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వచ్చే విధంగా మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి,కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మేము అందరం మీకు అండగా ఉంటామని అన్నారు

# నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలి

**తొర్రూర్ సెప్టెంబర్ 24 (వార్తా ప్రభ)** దేశం లో సాగుతున్న పరిపాలన దారితప్పి నిరంకుశ విధానం వైపు ప్రయాణం



తీరు వల్ల దేశం ప్రమాదం లో పాడబోతున్నదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, తొర్రూరు మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చుంచు సంతోష్, సిపిఐ జిల్లా నాయకులు హెూమ బిక్షపతి అన్నారు.నేడు తొర్రూరులోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కుల నిర్మూలన ఆచరణత్మ కార్యక్రమము అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి మదనపల్లి వీరన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన కొత్తపల్లి రవి మాట్లాడుతూ దేశంలో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజాన్ని ముందుకు నడిపించే శోధన శక్తులకు విజ్ఞానాన్ని విద్యను అందకుండా నేడు సగ్ పరివార శక్తులు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో తీసుకొస్తున్న పాలసీ వల్ల భారతదేశ భవిష్యత్తును అంధకారం వైపు నడిపిస్తున్నారని అన్నారు. కాలం చెల్లిన మను: ధర్మాన్ని ఆధునిక భవిష్యత్తు శాస్త్రంగా తీసుకురావటం చీకటి వైపు ప్రయాణమేనని అన్నారు. మతం పేరుతో భక్తి పేరుతో అశాస్త్రీయ విలువలను పెంపొందించే చర్యలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటాలు ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎల్తూరి ప్రసాద్ ఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జి మంద యాకమల్లు టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు కొండం జనార్ధన్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కొండ నాగమల్లుమాట్లాడుతూ భారత దేశంలో కుల నిర్మూలన జరగాలని అందుకు నిర్దిష్ట శాస్త్రీయ ప్రతిపాదన మహాత్మ జ్యోతిబాపూలే ప్రతిపాదించాడని అన్నారు. 151 సంవత్సరం క్రితం సత్యశోధన సోదక్ సమాజ్ ను స్థాపించి ఆర్థిక అంతరాలను సమానం చేస్తూ విద్యా విజ్ఞానానికి అందరికీ అందించాలని తీవ్రమైన కృషి చేశాడని అన్నారు.దీన్ని ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు కుల నిర్మూలన చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించడానికి విస్తృత ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామని అందులో భాగంగా ఈ రౌండ్ సమావేశం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,డివిజన్ నాయకులు ఉడుగుల రాములు పల్లెల పాపారావు సేద్యం యాకయ్య మోష పిడిఎస్యు నాయకులు నందీశ్వర్ రామ్ చరణ్ నరేందర్ తోపాటు కర్ర అశోక రెడ్డి బందు వెంకన్న గూడెల్లి ఎల్లయ్య బందు కొమరయ్యతదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్ కు మూడు సంవత్సరాలు జైలు శిక్ష

**తొర్రూరు సెప్టెంబర్ 24 (వార్తా ప్రభ)**స్థానిక పట్టణ కేంద్రానికి చెందినమాజీ సర్పంచ్ రాజేష్ నాయక్ కు మూడు సంవత్సరాలజైలు శిక్ష మరియు 4000 రూపాయల జరిమానా విధిస్తూ తొర్రూర్ సీనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మంగళవారం తీర్పునిచ్చారు. తొర్రూర్ ఎస్సై ఉపేందర్ . తెలిపిన వివరాల ప్రకారం 2013 సంవత్సరంలో అప్పటి తొర్రూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్ గ్రామపంచాయతీ ఆఫీస్ లో అర్ధరాత్రి ఒక మహిళతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడగా అప్పటి ఎస్ఐ గా ఉన్న రాయల.వెంకటేశ్వర్లు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ సార్ల రాజు విచారణ చేపట్టి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయనైనది.సాక్షాదారులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి గణేష్ ఆనంద్ ,రేవతి దేవి కేసు వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించి తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మూడు సంవత్సరాల జైలు శిక్ష 4 వేల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లు

**ఖమ్మం,సెప్టెంబర్ 24 (వార్తా ప్రభ):** గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను అందజేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్డులో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్లతో చేపట్టిన స్ట్రాం వాటర్ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు. అనంతరంహెూ తెలంగాణ కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం, హైదరాబాద్ శాఖ సహకారంతో 100 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత



కిట్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, కాటమయ్య రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్ల పైకి వెళ్ళినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, కాటమయ్య రక్షక కిట్ ను గీత కార్మికులకు తమ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కల్లు గీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్ల పైకి ఎక్కే గీత కార్మికులందరిని గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని మంత్రి అన్నారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా, లేదా చూడాలని, అలాగే ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలు మొదలగు అంశాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా వివరించాలని మంత్రి ఆదేశించారుఖమ్మం నగరంలో ఎక్సైజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులు మొదలగు వివరాలను మంత్రి ఆరా తీశారు. వైన్ షాప్ పర్మిట్ రూమ్, బార్ లను రెగ్యులర్ గా చెక్ చేయాలని, దేవాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రుల వద్దహెూమద్యం దుకాణాలు ఉండకుండా చూడాలని, మద్యం దుకాణాల వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగవదని మంత్రి ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. కాటమయ్య రక్షక కవచం కిట్టు వినియోగం తీరుపై మంత్రి గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డు పరిశీలన :ఖమ్మం మార్కెట్ యార్డు లోని పెసర్ల కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు.హెూ రైతులకు లాభం కలగాలనే ఉద్దేశంతో మద్దతు ధరపై పెసర్లు కొనుగోలు చేస్తున్నామని, క్వింటాల్ పెసర్లకు ప్రభుత్వం 8682 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. మార్కెట్ యార్డులో పెసర్ల కొనుగోలు పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా, ఖమ్మం మార్కెట్ యార్డులలో 2 పెసర్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 391 మంది రైతుల నుంచి 4292 క్వింటాళ్ల పెసర్లు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్ తెలుపగా, రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు పెసర్లను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి ఇటీవల వరదతో దెబ్బతిన్న ప్రకాష్ నగర్ బ్రిడ్జి ప్రాంతంలో జరుగుతున్న పనులనుహెూపరిశీలించారు. చేపడుతున్న పనుల వివరాలు, ఇప్పటివరకు పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమాలత, కార్పొరేటర్ లు, ఎక్సైజ్, ఆర్ అండ్ బి., మార్కెటింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# అమృత నగర్ తండాలో జోనల్ కమిషనర్ తో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే



**కూకట్ పల్లి, సెప్టెంబర్24(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజక వర్గంలోని ఫతే నగర్ డివిజన్ అమృత్ నగర్ తండాలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం పర్యటించారు.ఎన్నో ఏళ్లుగా కూకట్ పల్లి నాలా పక్కన గుడిసెల్లో జీవనం సాగిస్తున్న తండా వాసులుగతంలో ఎంపీగా ఉన్నపుడు రేవంత్ రెడ్డి ఈ తండా ప్రాంతాన్ని పరిశీలించారన్నారు.కేసీఆర్ ప్రభుతంలో 130 మంది కుటుంబాలలో కొంత మందికి లాటరీ ద్వారా ఇండ్లు మంజూరు చేసిందని కృష్ణారావు గుర్తు చేశారు.మూసి పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వాళ్లకు ఇండ్లు కేటాయెంచినట్టుగా తండాలో మిగిలిన కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.గతంలో కూకట్ పల్లి నియోజక వర్గంలో ఉన్న కైతలాపూర్ లో తండా వాసులకు ఇండ్లు కేటాయించారనీ అదే విధంగా తండాలో మిగిలిన కుటుంబాలకు కైతలపూర్ లో ఇండ్లు కేటాయించి ఆదుకోవాలన్నారు.

# హెవెన్ డౌన్ కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బండారు రమేష్ నియామకం



**కీసర, నాగారం, సెప్టెంబర్,24:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీ గోధుమకుంట గ్రామములో హెవెన్ డౌన్ కాలనీలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కాలనీ లో ఏర్పాటుచేసిన సమావేశంలో కాలనీ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా బండారు రమేష్, గౌరవ అధ్యక్షులు సోమని ఐలయ్య,ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి, మరియు అనిల్ కుమార్ మిశ్రా,ప్రధాన కార్యదర్శి పిట్టల ఈదయ్య,కోశాధికారి చిందం మహేష్,వర్కింగ్ ప్రెసిడెంట్లు గామీనుగుల నరేందర్, మరియువరగంటి గణేష్, సహాయ కార్యదర్శులుగాకొండబోయిన రాజు,దొమ్మాట మాధవరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సాయికుమార్ మరియు కోట నరసింహసలహాదారులుగా ఉప్పు వెంకట్ రెడ్డి,సల్లోజు వెంకటేశ్వర్లు,శ్యామల కోటిరెడ్డి,కిషోర్ కుమార్,బండారు ప్రకాష్,గంగా నాగిరెడ్డిఎగ్జిక్యూటివ్ సభ్యులుగానీలకంఠం, విజయ్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, శివప్రసాద్, వివేకానంద్, బాలరాజ్ గౌడ్, నరేష్, మోహన్ నాయక్, వీరేశం, హరి కమల్, శ్రీనివాస్,కృష్ణ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కళాశాలగా కూసుమంచి జూనియర్ కళాశాలను తీర్చిదిద్దాలి

**ఖమ్మం,సెప్టెంబర్ 24 (వార్తా ప్రభ):** ఉత్తమ కళాశాలగా కూసుమంచి జూనియర్ కళాశాలను తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎం. విజయ్ బాబు లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి జూనియర్ కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కూసుమంచి మండలం పరిసర గ్రామాల ప్రజల ఆకాంక్ష మేరకు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ చిరకాల కోరికను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లి ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేశామని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా డ్వాక్రా మహిళలను కమిటీలుగా వేసి 637 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సరి చేశామని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభించిన రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందించామని అన్నారు. పేదవాడి వైద్యం కోసం ఎన్ని వేల కోట్ల ఖర్చు వచ్చిన వెనకడుగు వేయడం లేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామని తెలిపారు. కళాశాలలో ఇప్పటికే 50 మంది చేరారని, మరో 15 రోజులలో ఈ సంఖ్య 150 వరకు చేరుతుందని ఆశిస్తున్నట్లు అధికారులు తెలిపారని, చాలా సంతోషంగా ఉందని అన్నారు. సమయం ఉన్నప్పుడల్లా కళాశాలకు వస్తానని, రాబోయే 2 సంవత్సరాలలో ఖమ్మం జిల్లాలోనే ప్రైవేట్ సెక్టార్ కు ధీటుగా ఉత్తమ జూనియర్ కళాశాలగా కూసుమంచి కళాశాలను తీర్చిదిద్దడంలో సిబ్బంది పనిచేయాలని మంత్రి కోరారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం తరపున కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,విద్య, వైద్యంపై మంత్రి ఆదేశాలతో జిల్లాలో ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలల్లో 4 నుంచి 6వ తరగతి చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా ఇంగ్లీష్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇంగ్లీష్ ల్యాబ్ ల ద్వారా విద్యార్థులకు ఆంగ్లం నేర్పడంతో పాటు వారు ఆంగ్లం మాట్లాడే విధంగా అవసరమైన శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌలిక వసతుల పనులు చివరి దశకు చేరుకున్నాయని కలెక్టర్ తెలిపారు . కూసుమంచి మండలంలో జూనియర్ కళాశాల ప్రారంభించడం సంతోషంగా ఉందని, 400 విద్యార్థులకు అనుగుణంగా ఈ కళాశాల నిర్మించామని, ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన లక్ష్యం మేరకు విద్యార్థుల సంఖ్య వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేటు పాఠశాలల్లో టీసీ తీసుకున్న విద్యార్థులతో సంప్రదిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# ఎడిటోరియల్

## కామ్రేడ్స్ వైపు వైసీపీ ?

ఏపీలో దాదాపుగా ఒంటరి పోరాటం చేస్తున్న వైసీపీకి ఇపుడు అంతా ప్రతికూలతే కనిపిస్తోంది. ఏ ఒక్కరూ మొర ఆలకించని పరిస్థితి. దానికి తోడు బలమైన కూటమి ప్రభుత్వం ఉంది. ఏపీలో కేంద్రంలో వారిదే అధికారం. దాంతో జగన్ కి 2014 నుంచి 2019 దాకా జరిగిన ప్రతిపక్ష పాత్ర కాదు, ఆ హెూదా లేదు, ఆ హవా లేదు అని తొందరలోనే అర్థం అవుతోంది అని అంటున్నారు. చిత్రమేంటి అంటే సొంత పార్టీ వారే నమ్మక పార్టీని వీడిపోతున్నారు. మరో వైపు అపర చాణక్యుడు చంద్రబాబు వేస్తున్న బాణాలు సంధిస్తున్న అస్త్రాలు తట్టుకోవడం కష్టసాధ్యమే అని అర్థం అవుతోంది అంటున్నారు. వైసీపీ ఓడి కేవలం మూడు నెలలు మాత్రమే అయింది. కానీ ఇంతలోనే వైసీపీ ప్రతిష్ట పాతాళానికి దిగజారేలా బాబు పదునైన వ్యూహాలతో కొట్టిన చోట కొట్టకుండా భారీగానే దెబ్బ కొడుతున్నారు అని అంటున్నారు. చంద్రబాబు ఏ విధంగా చూసినా 2014 నాటి పాత సీఎం అయితే కాదు. అప్పట్లో ఆయన జగన్ ని లైట్ తీసుకున్నారు. కానీ 2019 ఓటమి తరువాత ఆ స్కోప్ అయితే అసలు ఇవ్వదలచుకోలేదు. జగన్ ని ఏ విధంగానూ రాజకీయంగా లేవనీయకూడదు అని ఆయన ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుక్షణమే నిర్ణయించుకున్నారు అని అంటున్నారు. దానికి అనుగుణంగా ఆయన వ్యవహరిస్తున్నారు. సర్వ పాపాలను జగన్ కి అంటగడుతున్నారు. సమాజంలోని వివిధ సెక్షన్లలో వైసీపీ మీద సానుభూతి పోయే విధంగా చేస్తున్నారు. వివిధ రంగాలలో శ్వేత పత్రాల రిలీజ్ కూడా అందులో భాగమే. ఏపీని సర్వ నాశనం చేసిన భూతం జగన్ అంటున్నారు ఆయన రాజకీయంగా ఉండకూడదు అని ఓపెన్ గానే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ ఎంత కాలం ఒంటరి పోరాటం అని కూడా ఉంది. ఇక శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగింది అన్నది వైసీపీని షేక్ చేసి పారేసింది. దీని నుంచి బయటపడే మార్గం లేక ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ఈ సమయంలో వైసీపీకి మద్దతుగా నిలిచే పార్టీలు ఏ ఒక్కటీ లేవు. అయితే కామ్రేడ్స్ మాత్రమే కొంత ఊరటను ఇచ్చేలా తీరుని కలిగిస్తున్నారు. సీపీఎం అయితే ఈ విషయంలో బాహాటంగానే కూటమి నేతల మీద ఫైర్ అవుతోంది. తప్పు జరిగితే విచారణ జరిపించాలని దీనిని వేరే విధంగా వాడుకోవడమేంటి అని కూడా అంటోంది. లడ్డూల పేరుతో రాజకీయ సరికాదు అని సీపీఎం పొలిట్ బ్యూరో మెంబర్ బీవీ రాఘవులు అన్నారు. విజయవాడలోని ఏచూరి సీతారాం సంస్మరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కల్తీ జరిగినట్లుగా రుజువు అయితే బాధ్యులపైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ అంశాన్ని కులం మతం వంటి వాటికి ఆపాదించి లౌకిక తత్వాన్ని దెబ్బతీయరాదు అని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఆయన వ్యాఖ్యలు అయితే వైసీపీకి ఎంతో స్వాంతనను కలిగించాయి అని అంటున్నారు. మరో వైపు చూస్తే వైసీపీ నేతలు కూటముల సంగతి పక్కన పెట్టి ఏపీలో పోరాటాలు గట్టిగా చేయాలి అంటే కమ్యూనిస్టులతో కలసి ముందుకు పోవాలని చాలా కాలంగా చెబుతూ వస్తున్నారు అని ప్రచారం సాగుతోంది. గతం ఎలా ఉన్నా ఇపుడు వాస్తవాలు వైసీపీ అధినాయకత్వానికి అవగతం అవుతున్నాయని అంటున్నారు. అధినాయకుడు మతాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం దాంతో పాటు కార్నర్ చేయడం ఇవన్నీ చూస్తూంటే ఏపీలో లౌకిక వాదం అనే దాని పెద్ద గొంతుకతో వినిపించే కామ్రేడ్స్ తో ఉంటేనే సేఫ్ అన్న మాట వైసీపీలో వినిపిస్తోంది. మరి ఈ విషయంలో వైసీపీ హై కమాండ్ ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుంది అన్నది చూడాల్సి ఉంది. ఏది ఏమైనా కామ్రేడ్స్ తో కలసి నడిస్తే మాత్రం వైసీపీ ఉద్యమాలు కానీ పోరాటాలు కానీ పదునెక్కుతాయని అపుడే గట్టిగా ఏపీలో నిలబడగలరని అంటున్నారు. ఇక కామ్రేడ్స్ తో కలిస్తే ఫ్యూచర్ లో ఇండియా కూటమిలో కూడా చేరే అంశం ఆప్షన్ గా ఉంచుకోవచ్చు అన్న మాట కూడా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో. వైసీపీ ఏ విధంగా వ్యవహరిస్తుందో.

## పి ఎస్ ఆర్,సి ఎమ్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లోఆర్థిక విద్యపై - వర్క్షాప్ వర్క్ షాప్




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)లోమేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో 2024 సెప్టెంబర్ 23 నుండి 24 వరకు యువ విద్యార్థులకు ఆర్థిక విద్యపైవర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్షాప్లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ ( ఎన్ ఐ ఎస్ ఎమ్) నిపుణులు చిలుకూరి విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ ఆర్థిక రంగంలో ముఖ్యాంశాలు,పెట్టుబడులు, పొదుపు, ఆర్థిక ప్రణాళికలు మరియు భవిష్యత్తు ఆర్థిక సురక్షతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. యువతకు ఆర్థిక విజ్ఞానం చాలా కీలకమని, నేటి వేగవంతమైన ప్రపంచంలో వ్యక్తిగత ఆర్థికస్థితి సుస్థిరంగాఉండటానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ వర్క్షాప్ కి విశేష స్పందన లభించింది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. పతంజలి శాస్త్రి , మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం అధిపతి డాక్టర్ విజయ దుర్గ ప్రసాద్ , ఇతర అధ్యాపకులు, విద్యార్థులు వర్క షాప్ లో పాల్గొన్నారు. వారు యువతలో ఆర్థిక చైతన్యం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపకరిస్తాయని అభిప్రాయపడ్డారు. ఇద్దరి అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో చిలుకూరి విజయకుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతూ,విద్యార్థులకు బోధించిన ఆర్థిక సూత్రాలు వారి భవిష్యత్తు ఆర్థికలక్ష్యాలను సమర్థవంతంగా చేరుకోవడంలో ఎంతగానోసహాయపడతాయని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. పతంజలి శాస్త్రి పేర్కొన్నారు. ఈ వర్క్షాప్లో పాల్గొన్నవిద్యార్థులు సంతృప్తిని వ్యక్తం చేస్తూ, తమకు అందించిన ఆర్థిక పాఠాలు జీవితంలో అనుసరించదగిన మార్గదర్శకంగానిలుస్తాయని తెలిపారు.

## ఆల్తుర్తిలో "ఇది మంచి ప్రభుత్వం" కరప్రత్రాల పంపిణీ

**పొదలకూరు సెప్టెంబర్ 24 (వార్తాప్రభ)** మండలంలోని ఆల్తుర్తి గ్రామంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది భాగంగా కరపత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఉప్పలమర్తి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీఏ కూటమి



ప్రభుత్వం ప్రజా రంజక పాలనను కొనసా గిస్తుం దన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసున్నారని తెలిపారు. అమల్లో భాగంగా రు 4 వేలు రూపాయలు పెన్షన్ పెంపు లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు అన్న క్యాంటీన్లు పున: ప్రారంభించినట్లు వివరించారు రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అట్ల దయాకర్ రెడ్డి నక్కల ప్రదీప్ దాచేపల్లి సుబ్బారావు పర్చూరు దశయ్య అట్లా శివనారాయణ మేక బోయిన హాజరతయ్య కొల్లి బోయిన శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చైర్మన్ గా కొనకళ్ళ నారాయణరావు నియామకం!!!

■ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన కొనకళ్ళ!!!



**మచిలీపట్నం సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ చైర్మన్ గా నియమించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి అధికారకంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర రాజకీయాల్లో తనకు ప్రత్యేక స్థానం కేటాయించారని, గతంలో మూడుసార్లు ఎంపీ స్థానానికి పోటీ చేసే అవకాశం ఇచ్చారని, రెండుసార్లు ఎంపీగా గెలిచి ప్రజలకు సేవలు అందించానని తెలిపారు. అదేవిధంగా గతంలో ఒకసారి పార్లమెంట్ ప్రొటెం స్పీకర్ గా అవకాశం ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్ని అన్నారు. కూటమి ప్రభుత్వం పొత్తులో భాగంగా మచిలీపట్నం పార్లమెంట్ స్థానాన్ని త్యాగం చేసినందుకు కొనకళ్ళ నారాయణరావు కు సముచిత స్థానం కల్పిస్తానని అప్పుడు మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడు నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ గా నియమించి మాట నిలబెట్టుకున్న గొప్ప నాయకుడని అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఇంతటి పదవి ఇచ్చిన చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీని లాభాల బాటలో పయనించే విధంగా తాను ఈ బాధ్యతను కొనసాగిస్తానని, తనపై ఇంతటి బాధ్యత పెట్టినందుకు పార్టీ అధినాయకుల ఆదేశాలనుసరించి ఆర్టీసీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానన్నారు. సమైక్య ఆంధ్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నందుకు పవన్ కళ్యాణ్ తనను కలిసిన ప్రతిసారి గుర్తు చేస్తారని నాకు ఈ అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్టీసీ చైర్మన్ గా నియమితులైన కొనకళ్ళ నారాయణరావు ఇంటి, కార్యాలయం వద్ద సందడి గా మారింది. పార్టీ శ్రేణుల్లో పార్టీ కార్యకర్తల్లో ఆనంద ఉత్సాహం నెలకొంది. తెలుగుదేశం , జనసేన, బిజెపి పార్టీలోని ప్రముఖులు నగరంలోని పలువురు కొనకళ్ళ నారాయణరావు నివాసంలో ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనని కలిసిన మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు.



**(విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 24 :వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సృజన కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక 38 వ డివిజన్ లో వరద భాదితుల మీద జరిగిన లాటి ఛార్జ్ గురించి కలెక్టర్ కి వివరించడం జరిగింది వరద భాదితులందరి పేర్లను జాబితాలో చేర్చవలిసిందిగా కలెక్టర్ కి విజ్ఞప్తి చేసామన్నారు. ఇటీవల వచ్చిన వరదల వాళ్ళ ఇళ్లలోకి నీరు వచ్చి ఆస్థి నష్టం బాగా జరిగింది, వస్తువులన్నీ పాడవడం జరిగింది వరద నష్టం పై అధికారులు తప్పుడు నివేదిక ఇస్తున్నారు, కలెక్టర్ ని పరిశీలించవలసిందిగా కోరడం జరిగిందన్నారు. కలెక్టర్ త్వరితగతిన స్పందించి అధికారులను పంపించి తప్పనిసరిగా పునపరిశీలిస్తానని, వరద భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వరద భాదితులందరు వచ్చిన అధికారులందరికీ వరదల వళ్ళ పాడైన వస్తువులను చూపించి కలిగిన నష్టం గురించి అధికారులకు వివరించవలసిందిగా కోరుతున్నానన్నారు. రాజకీయాలతీతంగా వరద భాదితులందరిని ఆదుకోవలసిందిగా ప్రభుత్వానికి, చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి ఇటీవల చంద్రబాబు నాయుడు ప్రకటించిన వరద భాదితులకు ఆర్థిక సహాయం తక్షణం అందజేయవలసిందిగా కోరుతున్నానువరద భాదితులకు ఆర్థిక సహాయం అందించేవరకు వరద బాధితులతో కలిసి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరటం చేస్తుందిప్రతి ఇంటికి లక్ష రూపాయలకు పైగా ఆస్థి నష్టం జరిగిందన్నారు. కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వం విరాళాలు వసూలు చేసింది, ముక్కు బడిగా వరద బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుంది ఈ కార్యక్రమంలో పశ్చిమ ఇంచార్జ్ షేక్ ఆసిఫ్ , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , సెంట్రల్ మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు , తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారూ మీకు భగవంతుడు అన్నీ ఇచ్చినా.......

## హిందువులు తరుపున ప్రాయశ్చిత్తము దీక్ష చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పాదాభివందనం

❑ జనసేన సెంట్రల్ ఆంధ్రా జోన్ కన్వీనర్ బాడిత శంకర్





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ఆ భగవంతుడు అన్నీ ఇచ్చినా భారత హిందూ ప్రజల తరుపున ప్రాయశ్చిత్తము దీక్షలు చేపట్టిన మీకు పాదాభివందనాలని జనసేన పార్టీని సెంట్రల్ ఆంధ్రా జోన్ కన్వీనర్ బాడిత శంకర్ అన్నారు. విజయవాడ శ్రీ దుర్గమల్లేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన దుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం తో కలిసి మంగళవారం మచిలీపట్నం ఎంపీ శ్రీ వల్లభనేని బాలశౌరి , విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ , ఎమ్మెల్సి హరిప్రసాద్ , జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ , లింగమనేని రమేష్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బాడిత శంకర్ పై విధంగా మాట్లాడారు. తదుపరి వేదపండితులు నాయకులకు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం మీడియాతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. టీటీడీ లడ్డు ప్రసాదంలో కల్తీ అంశంపై ప్రతి ఒక్కరూ స్పందించాలని పిలుపునిచ్చారు. సనాతనధర్మం కాపాడటం భారతీయులు కర్తవ్యం అని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పు క్షమించరానిది అని తెలిపారు.

## మెగా జాబ్ మేళా క్యాలెండర్ ను ఆవిష్కరించిన శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి సెప్టెంబర్ 24 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం, ప్రకాశం జిల్లా మరియు ఎస్ డి అండ్ టి డిపార్ట్మెంట్, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ డీఆర్ డి ఎ, సీడప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన జిసి అండ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కనిగిరి నందు ఉదయం 9 గంటల నుండి 20 కంపెనీలతో మెగా జాబ్ మేళా వాల్ పోస్టర్ ను మంగళవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విడుదల చేశారు. ఈ మెగా జాబ్ మేళలో ఆల్ సెట్ బిజినెస్ సొల్యూషన్స్, అపెక్స్ సొల్యూషన్స్, బ్రహ్మ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, జాయ్ అలుకాస్ జ్యువలరీ, ముత్తూట్ ఫైనాన్స్,



ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్బిఐ కార్డ్స్, భగీరథ కెమికల్స్, హెడేరో లాబ్, మెడలో ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్, అమర్ రాజా బ్యాటరీస్, ఇనుజు మోటార్స్, నవభారత్ ఫెర్టిలైజర్స్, గూగుల్ పే, ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్, టాటా క్యాపిటల్, సాయి ధరణి రియల్ ఎస్టేట్ అండ్ మార్కెటింగ్ సర్వీసెస్, డిక్సన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. కావున 10 వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్, ఏదైనా పీజీ పూర్తి చేసిన వారందరూ ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలెను, ఈ ఉద్యోగమేళలో ఎంపికైన వారికి కనీస జీతం నెలకు 10 వేల నుండి 25 వేల వరకు జీతం పొందే అవకాశం ఉంటుంది. జిల్లాలో 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి రవి తేజ యాదవ్ తెలియజేశారు. వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 9988853335, మొబైల్ నెంబర్ 800882283,1,7997151082 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె ఉషారాణి, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏ బాలకృష్ణ, ఏపీ ఎస్ఎస్ డిసి, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ఆర్ బెనర్జీ బాబు, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో 500 మంది వరద బాధితులకు ఉచితంగా దుప్పట్ల పంపిణీ

భారత్ గ్యాస్ దక్షిణ భారత జనరల్ మేనేజర్ పీయూష్ గుప్తా చేతుల మీదుగా దుప్పట్ల అందచేత




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 24: (వార్తా ప్రభ ప్రతినిధి)** వరద బాధితులకు భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలను అందజేయడం అభినందనీయమని భారత్ గ్యాస్ దక్షిణ భారత జనరల్ మేనేజర్ పీయూష్ గుప్తా అన్నారు. మంగళవారం విజయవాడ విద్యాధరపురం లోని శ్రీ భవాని గ్యాస్ కంపెనీ ప్రాంగణంలో ఇటీవల వరదలకు నష్టపోయిన ప్రజలకు 500 మందికి ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీయూష్ గుప్తా మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిగా భారత్ గ్యాస్ పనిచేస్తుందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని డిస్ట్రిబ్యూటర్లు కూడా నష్టపోవడం జరిగిందని దీనిపై కూడా వారికి తగిన న్యాయం చేసేలా ఆలోచన చేస్తామని చెప్పారు. భారత్ గ్యాస్ ఆంధ్ర ప్రదేశ్ హెడ్ బాబ్జి మాట్లాడుతూ వరద ప్రాంతాల్లోని ప్రజలకు సహాయ సహకారాలను అందజేసేందుకు భారత్ తమ వంతుకృషి చేయడం జరిగిందని చెప్పారు. అలాగే వరద ప్రాంతాల్లోని ప్రజలకు వంట గ్యాస్ స్టవ్ లను ఉచితంగా రిపేర్ చేసి ఇచ్చామని చెప్పారు. శ్రీ భవాని గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీహరిబాబు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదల కారణంగా విజయవాడ నగరంలో ఆరు లక్షల మంది ప్రజలు ఇబ్బందుల పాలయ్యారని చెప్పారు. వరదల సమయంలో భారత్ గ్యాస్ తరఫున 30 వేల మందికి భోజనాలను అందజేశామని వివరించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో ఉచిత వంట గ్యాస్ స్టవ్ ల మరమ్మతు సెంటర్లను ఏర్పాటు చేసి 7500 పైగా వంటగ్యాస్ స్టవ్ లను ఉచితంగా రిపేర్ చేసి ఇవ్వడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ విజయవాడ టెరిటరీ మేనేజర్ వేణుగోపాల్, సేల్స్ ఆఫీసర్ చాంద్ మొండల్, భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు మల్లాది రాజేంద్ర, శ్రీనివాసరావు, రాజు ,శంకర్, అశోక్ ,ఇందిరాదేవి, ఆకాష్, నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో సమావేశం అయ్యారు.

## శ్రీవారి ప్రసాదం లడ్డూ కల్తీ ప్రాయశ్చిత్తంకి వచ్చిన డిప్యూటీ సీఎం కి ఘన స్వాగతం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీవారి పవిత్ర లడ్డూ ప్రసాదం కల్తీ సంఘటన నిరసిస్తూ ప్రాయశ్చిత్తము దీక్ష లో భాగంగా మంగళవారం బెజవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, బొమ్మసాని సుబ్బారావులు ఆయనకు స్వాగతం పలికారు. తిరుమల లడ్డూ కల్తీపై క్షమించమంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ ఆలయంలో మంగళవారం ఆయన శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పవన్ కు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయం వద్ద మెట్లను పవన్ కళ్యాణ్ శుభ్రం చేశారు..

## విజయవాడ వరద బాధితులకు రిటైర్ ఆర్మీ ఉద్యోగుల విరాళం

రూ.70 వేల చెక్కును ఎమ్మెల్యేకు అందచేసిన మాజీ జవాన్లు



**గిద్దలూరు, సెప్టెంబర్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని గిద్దలూరులోని మాజీ జవాన్లు మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం తమ వంతు సహకారంగా రూ. 70,000-00 అక్షరాల డెబ్భై వేల రూపాయలు చెక్కు ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ దేశరక్షణ కోసం తమ సేవలను అందించి, పదవీ విరమణ పొందిన అనంతరం కూడా ప్రజలకు ఏ సమస్య వచ్చిన వారంతా ముందుకు రావటం చాలా అభినందనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో అంకన్న, కోటిరెడ్డి, వేణుగోపాల్ రావు , మానం వెంకట రెడ్డి, లక్ష్మణ్ బాబు, ప్రసాద్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, పుల్లయ్య, శివారెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## 1వ తేదీన అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు డిప్యూటీ సీఎం పవన్

2వ తేదీన శ్రీ వేంకటేశ్వర స్వామిని వారిని దర్శించుకొని ప్రాయశ్చిత్త దీక్ష విరమణ

3వ తేదీన తిరుపతిలో వారాహి సభ

**తిరుపతి :సెప్టెంబర్ 24 వార్తా ప్రభ ప్రతినిధి** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో అక్టోబర్ 2వ తేదీన విరమిస్తారు. ఇందులో భాగంగా అక్టోబర్ 1వ తేదీన తిరుపతికి చేరుకొని అలిపిరి మెట్ల మార్గం ద్వారా నడుచుకొంటూ తిరుమలకు చేరుకుంటారు. 2వ తేదీ ఉదయం స్వామివారిని దర్శించుకొంటారు. అనంతరం ప్రాయశ్చిత్త దీక్షను విరమిస్తారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి అపవిత్రం చేసిన విషయం వెలుగులోకి వచ్చిన దరిమిలా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సంగతి విదితమే.

## అక్టోబర్ 3 నుంచి ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు... ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ.



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 3 నుంచి అత్యంత వైభవంగా నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) గుడివాడ శాసనసభ్యులు వేనిగండ్ల రాము శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం ఈవో కె ఎస్ రామారావు లతో కలిసి ఆవిష్కరించారు. ఉత్సవాల విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి నిర్దేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి నేతల సహకారంతో ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తవుతున్నాయని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లను ముమ్మరం చేసామన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ప్రభుత్వాధికారుల ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు.

## చంద్రబాబు 100 రోజుల పాలనకు రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు- నాగేశ్వరరెడ్డి



**రెడ్డిగూడెం సెప్టెంబర్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)**రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం లో నాగేశ్వరరెడ్డి పాల్గొని వందరోజుల చంద్రబాబు ప్రభుత్వం సాధించిన విజయాలనుద్దేశించి మాట్లాడారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో గ్రామ గ్రామాన వెలుగులు తెచ్చిందని విద్యుత్తు కోతలు విద్యుత్ చార్జీల బాదుడు లేదని చంద్రబాబు పర్యటనలకు పరదాలు లేవని ట్రాఫిక్ అంతరాయాలు లేవని చెట్ల నరికివేతలు అసలే లేవని మహిళల ఉచిత ప్రయాణం కోసం 1489 కొత్త బస్సులు కొనుగోలు చేశారని హామీలు అమలు దిశగా ఈ ప్రభుత్వం పయనిస్తుందని అన్నారు.సుస్థిర పాలన అందిస్తున్న రాష్ట్రానికి 2800 కోట్ల పెట్టుబడులతో గోద్రెజ్ కంపెనీ రాష్ట్రానికి వస్తుందని రాష్ట్రంలో భారీ విస్తరణ ద్వారా 15 వేల ఉద్యోగాల కల్పనకు %ప్రఎ్రీ% ను కూటమి ప్రభుత్వం ఒప్పించిందని టాటా గ్రూపును ఒప్పించి ఐటీ ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్ ఫుడ్ ప్రాసెసింగ్ రెన్యువబుల్ ఎనర్జీలలో పెట్టుబడులు పెట్టడం విజయవాడ వరద బాధితులను ఆదుకోవడ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా చంద్రబాబు ప్రభుత్వానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయని నాగేశ్వర రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లతో కార్యగోష్టిని నిర్వహించిన ట్రాఫిక్ డి.యస్.పి

### హద్దు మీరి ప్రవర్తించితే ఉపేక్షించబోమని హెచ్చరికలు జారీ చేసిన ట్రాఫిక్ బాస్....

**గుంటూరు సెప్టెంబర్ 24 ( వార్తాప్రభ ప్రతినిధి ):–** ఆటోరిక్షా డ్రైవింగ్ వృత్తిలో తమ జీవనాన్ని కొనసాగించే ప్రతి డ్రైవర్ దురలవాట్లకు లోనొవకాకుండా మీ మీ కుటుంబ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు విన్నపాన్ని పరిగణలోకి తీసుకొని క్రమశిక్షణతో మెదిలిన నాడే పది కాలాల పాటు పిల్లా పాపలతో పచ్చగా ఉండటమే కాకుండా మీ గమ్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉండగలదని గుంటూరు అర్బన్ డి.యస్.పి యం.రమేష్ ఆటో డ్రైవర్స్ కు హితబోధ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే... మంగళవారం ఉదయవేళ సమయమందు ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ ఆకుల అశోక్ కుమార్ నేతృత్వంలో ఆటో డ్రైవర్లతో ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ బాస్ యం.రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అతిథి ఆటో డ్రైవర్స్ గురించి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విధి నిర్వహణలో ఆటో రిక్షా నడిపే వారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, అలాగే యూనిఫారంను విధిగా ధరించటం ఆనవాయితీగా పరిగణలోకి తీసుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఆటో రిక్షాకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్స్ కూడా అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ ఏ.అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకోవాలిని..ప్రయాణ సమయంలో ప్రయాణికులు హడావుడిగా ఉన్న వేళయందు ఏమైనా సామాగ్రిని మర్చిపోయిన యెడల సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మీ ధర్మాన్ని నిర్వర్తించి ట్రాఫిక్ పోలీసులకు ఎల్లవేళలా సహకరించాలని ఉపదేశం చేశారు. వెస్ట్ ట్రాఫిక్ సి.ఐ సి.హెచ్ సింగయ్య ఉపన్యసిస్తూ మీ మీ ఆటోలు రోడ్డుపై ఎక్కడ బడితే అక్కడ అడ్డదిడ్డంగా ఇష్టారాజ్యంగా బలాదూర్ గా నిలుపుదల చేస్తే ఉపేక్షించబోమని... ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం జోలికి వెళ్లరాదని ట్రాఫిక్ పోలీస్ వారి నియమాలకు కట్టుబడి ఉండి మీ మీ నడవడిని చట్టానికి అనుగుణంగా కొనసాగించాలని పూసగుచ్చినట్లు సవివరణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్, వెస్ట్ ట్రాఫిక్ ఎస్సైలు లతో పాటు హెడ్ కానిస్టేబుల్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమ కట్టడాల కూల్చివేత!!!

### అధికారులకు ,స్థానికులకు వాగ్వాదం!!! నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 180 ఇళ్ళు నేలమట్టం!!!



**మచిలీపట్నం సెప్టెంబర్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి )**మచిలీపట్నం 41వ డివిజన్ కుమ్మరి గూడెం ప్రాంతంలో ప్రభుత్వ మడుగు పోరంబోకు స్థలం ఆక్రమించుకొని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఈ అక్రమ కట్టడాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ బుల్డోజర్లతో తొలగించారు. ప్రభుత్వ వాగులు వంకలు ,నదులు ,మడుగు పోరంబోకు స్థలాలు ఆక్రమణకు పాల్పడటం నేరమని, ప్రభుత్వ స్థలం ఆక్రమించుకుని అక్రమార్కులు నిర్మించిన కట్టడాలను తొలగిస్తామని అధికారులు హెచ్చరించారు. గత మూడు రోజుల క్రితం మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు అక్రమదారులకు నోటీసులు కూడా జారీ చేశారు.గత ప్రభుత్వంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కుమ్మరిగూడెం ప్రాంతంలో మడుగు పోరంబోకు స్థలమును నివేశ స్థలాలకు కేటాయించడంతో కొంతమంది తమకు కేటాయించిన స్థలాలలో శాశ్వత కట్టడాలతో ఇళ్లను నిర్మించుకున్నారు.కుమ్మరిగూడెం ప్రాంతంలో సర్వే వార్డ్ నెంబర్ 2 లో 18 ఎకరాలు 25 సెంట్లు ప్రభుత్వ స్థలమును ఆక్రమించుకునీ నిర్మించిన 180 అక్రమ ఇళ్ల కట్టడాలు బుల్డోజర్ లతో మున్సిపల్ , రెవిన్యూ అధికారులు పోలీసు అధికారుల సహాయంతో తొలగించి అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేశారు. పేదవారు ఎంతో కష్టపడి కట్టుకున్న ఇళ్లను తమ కళ్ళముందే నేలమట్టం చేస్తుంటే కన్నీటి పర్యంతమయ్యారు. ఒకవైపు వర్షం, ఇంకోవైపు ఇల్లు కూల్చివేత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అధికారులు ఒక్కరోజు కూడా గడువు ఇవ్వకుండా తమ ఇంటిలో ఉన్న విలువైన వస్తువులతో సహా ఇళ్ల కూల్చి వేస్తూ తమ మనసుల కరుకుతనాన్ని చూపించారు. ఎంతో కష్టపడి నిర్మించుకున్న ఇల్లు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలో ఉన్న సామాను ఒక్కొక్కటి వర్షంలో తడుస్తూనే రోడ్డుపై చేర వేసుకొని కుప్పగా చేర్చారు. అక్కడున్న ప్రజలు ఆ స్థానికుల కష్టాన్ని చూసి అయ్యో పాపం అంటున్నారు. అయినా సరే అధికారుల మనసు చల్లించలేదు పేదవాడు నిర్మించుకున్న ఇళ్లను నేలమట్టం చేసి తమకు ఇచ్చిన టాస్క్ ని అధికారులు పూర్తి చేశారు.

**మడుగు పోరంబోకు స్థలం నేపథ్యం** మచిలీపట్నం నగరంలో కొన్ని ప్రాంతాలలోనీ (ఎత్తైన ప్రాంతం నుండి లోతట్టు ప్రాంతాల వైపు నీరు ప్రవహిస్తాయి) వర్షపు నీరు లోతట్టు ప్రాంతాలకు ప్రవహిస్తాయి. ఈ నీటి ప్రవాహంతో పాటు భూమిపై ఉన్న సారవంతమైన మట్టిని ప్రవాహంతో పాటు తీసుకువచ్చి ఒకచోట ఉంచుతుంది. వర్షపు నీటి ప్రవాహానికి కొట్టుకు వచ్చిన మట్టి లోతట్టు ప్రాంతంలో సారవంతమైన వండ్రు మట్టిగా ఏర్పడుతుంది. ఈ సారవంతమైన ఒండ్రు మట్టి తో చేతి వృత్తి వారైన కుమ్మరులు కుండలు, విగ్రహాలు తయారు చేసి వాటిని అమ్ముకొని జీవనం సాగించేవారు అప్పటినుండి కుమ్మరులు మడుగు పోరంబోకును లో ఉన్న మట్టిని ఉపయోగించుకుంటున్నారు. గతంలో చేతి వృత్తులపై ఉదాసీనంగా వ్యవహరించిన మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వ చెరువులలో, మడుగు పోరంబోకు స్థలములలో ఉన్న మట్టి చేతి వృత్తి వారు ఉపయోగించుకొని జీవన సాగించవచ్చు అని జీవో విడుదల చేశారు. అప్పటినుండి మచిలీపట్నం మడుగు పోరంబోకు స్థలంలో ఉన్న మట్టిని కుమ్మరులు చేతి వృత్తులకు ఉపయోగించుకుంటున్నారు. రాను రాను మచిలీపట్నం నగరంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో శాశ్వత కట్టడాల నిర్మించడానికి ఇటుకులకు మంచి డిమాండ్ ఉండటంతో మడుగు పోరంబోకు స్థలంలో ఉన్న జిగటగా సారవంతమైన మట్టి తో ఇటుకలు తయారుచేసి వాటిని అమ్ముకొని జీవన సాగిస్తూ మంచి లాభాలు ఘటిస్తున్నారు. ఈ ప్రక్రియలో మచిలీపట్నం 42 వ వార్డు కుమ్మరిగూడెంలో ఉన్న ప్రాంతం ఇటుక తయారికి పేరుగాంచింది.

**రాజకీయ ఎత్తుగడలలో స్థానిక నాయకుల పాత్ర** రాజకీయ చతురతతో అధికారంలోకి రావాలని కాంక్షతో ప్రజల ఓట్లు ఆకర్షించడం కోసం కొంతమంది నాయకులు ప్రజలను మభ్యపెడుతూ ఉంటారు. కొంతమంది రాజకీయ నాయకులు ప్రభుత్వ స్థలాలు అని తెలిసి కూడా పేదలకు పంచుతామని వాగ్దానాలు చేస్తూ ఇల్లు లేని నిరుపేదలకు లేనిపోని ఆశలు కల్పిస్తారు. సరిగ్గా మచిలీపట్నం 42వ డివిజన్ కుమ్మరిగూడెంకు చెందిన ప్రజలకు గత ప్రభుత్వానికి చెందిన మాజీ మంత్రి ప్రభుత్వ మడుగు పోరంబోకు స్థలమును నివేశస్థలాలుగా కేటాయిస్తామని ఆశ చూపించి కొంతమందికి ఇళ్ల స్థలాలను కేటాయించారు. ఆ నాయకుని వారసత్వ రాజకీయం అరంగేట్రం చేయడానికి, మొదటిసారిగా ఎన్నికలలో పోటీ చేస్తున్న యువ నాయకుడు గెలిపించడం కోసం కుమ్మరిగూడెం మూడు స్తంభాల సెంటర్ లో ఉన్న కూలి నాలి పనులు చేసుకునే రెండు సామాజిక వర్గాలకు మడుగు పోరంబోకు స్థలాన్ని నివేశ స్థలాలుగా మార్చి పంపిణీ చేశారు. స్థలాలు ఖాళీ ఉండకుండా ఇల్లు నిర్మాణం చేపట్టవలసిందిగా ఆ నాయకుడు స్థానికులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఇంటి నిర్మాణాల కోసం అప్పటి అధికారులు రోడ్లు, కరెంటు స్తంభాలు, మంచినీటి సౌకర్యాలు కల్పించారు. ఇల్లు లేని నిరుపేదలు నాయకులు కల్పించిన ఆశలకు ఒక్కొక్కరు దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసి శాశ్వత ఇళ్ల ను నిర్మించారు.

**చట్టం తన పని తాను చేసుకుపోతుంది** గత నాయకుడు ఇచ్చిన వాగ్దానాలకు మడుగు పోరంబోకు స్థలాలలో నిర్మించిన అక్రమ కట్టడాలుగా గుర్తిస్తూ కూటమి ప్రభుత్వ నాయకులు వాటిని తొలగించవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారుల ఆదేశాలు మేరకు మున్సిపల్ కమిషనర్ బాపిరాజు మడుగు పోరంబోకు స్థలంలో నిర్మించి న అక్రమ కట్టడాలకు తొలగించడానికి నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న అక్రమ దారులు వాటిని తొలగించక పోవడంతో మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పోలీసు సహాయంతో వాటిని నేలమట్టం గా కులగొట్టారు గతంలో ఎన్నో సార్లు ప్రభుత్వ స్థలాలను మడుగు, పోరంబోకు, సరస్సులు, నదులు, వాగులు, వంకల స్థలాలను ఆక్రమించరాదని అనేక సందర్భాల్లో సుప్రీం కోర్ట్ తీర్పు వెలువరించింది. ఈ కూల్చివేతతో మచిలీపట్నం నగరంలో ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేస్తామని నగర కమిషనర్ అక్రమదారులకు హెచ్చరికలు జారీ చేశారు.

**కూల్చివేత సమయంలో భారీ భద్రత**కుమ్మరిగూడెం మడుగు పోరంబోకు స్థలం అక్రమ కట్టడాలను కూల్చివేతకు అధికారులు పోలీసులను పెద్ద ఎత్తున మోహరించారు. దాదాపుగా 200 మంది పోలీసు సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు భద్రత ఏర్పాటు చేశారు. ఇళ్లను కూల్చివేత సమయంలో అక్రమ దారుల, అధికారుల మధ్య ఎటువంటి వాగ్వాదం జరగకుండా ముందస్తు భద్రత కల్పించారు.

# పెత్తనం మదే అవ్వాలి

### ❑ అది ఎక్కడైన సరే.... ❑ స్కూల్ వంట ఏజెన్సీల పై అధికార నేతల పెత్తనం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని మూలపాడు జడ్పీ హైస్కూల్, జూపూడి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలను ఇటీవల మార్పు చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఇక్కడ పనిచేస్తున్న ఏజెన్సీ నిర్వాహకులను తప్పుకోవాలని అధికార పార్టీ గ్రామ, మండల నాయకులు తీవ్రమైన ఒత్తిళ్లు చేశారు. ప్రభుత్వం నుంచి తమకు బిల్లులు రాకపోయినా ఏజెన్సీలను ఆపకుండా నిర్వహిస్తున్నామని, తమను కొనసాగించాలని




కోరినా పెడ చెవిన పెట్టారు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు భరించలేక మూలపాడు, జూపూడి ఏజెన్సీ నిర్వాహకులు తప్పుకున్నారు. వెంటనే నేతలు తమ వారిని ఏజెన్సీ నిర్వాహకులుగా నియమించుకున్నారు. ఏజెన్సీ నిర్వాహకులపై అధికార పార్టీ నేతల పెత్తనం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీ నిర్వాహకులు మారడంతో ఆహార నాణ్యతలో మార్పులు కనిపిస్తున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. కొత్తగా వచ్చిన నిర్వాహకులకు ప్రభుత్వం అందిచే మేను గురించి అవగాహన లేకపోవడంతో ఆహారం రుచికరంగా ఉండటం లేదని అంటున్నారు. దీంతో భోజనం చేసే విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు తగ్గుతోంది. ప్రభుత్వం 100 శాతం విద్యార్థులు భోజనం తినాలని లక్ష్యంగా పెట్టుకుంటే వీరి చర్యల వల్ల 70–75 శాతం కూడా దాటడం లేదు. దింతో ప్రభుత్వం లక్ష్యం నిరుకారుతుదని తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రేషన్ షాపులోనూ అంతే..!**మూలపాడులో ప్రతిపక్ష పార్టీకి చెందిన ఓ రేషన్ షాపు నిర్వాహకుడిని షాపు వదులుకోవాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. దీనివెనుక అధికార పార్టీ నేతలు ఉన్నట్లు సమాచారం. రేషన్ షాపు కూడా తమ వారికే కేటాయించేలా అధికారుల ద్వారా షాపు యజమానిపై ఒత్తిడి చేయిస్తున్నట్లు తెలిసింది. అంతేకాదు మున్సిపాలిటీ మరియు మండలం మొత్తం ఇదే వ్యవహార శైలి నడుస్తుంది. ఇప్పటికే వైన్ షాప్ పక్కనే ఉన్న కూల్ డ్రింక్ దుకాణాలు అధికార పార్టీ నేతల చేతుల్లోకి వెళ్లిపోయాయి. మిగతా వ్యవస్థలపై పట్టు సాధించేందుకు అధికార పార్టీ నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

## నిమ్రా లో ఘనంగా ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):–** స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు సేవ చేయాలని, విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవటమే ఎన్ఎస్ఎస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.ఈ సందర్భంగా పలు విద్యార్థులకు బెస్ట్ వాలంటరీ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ నాయక్,అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎవ్వరూ అధైర్య పడొద్దు ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో అండగా ఉంటాం

### విజయవాడ పశ్చిమ ఎన్డీయే కూటమి బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని38వ డివిజన్ కుమ్మరిపాలెం ప్రాంత వరద బాధితులతో పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) కానూరు కెనిపి కాలనీ లోని తమ కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. బాధిత మహిళలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను విన్నారు. వరదలతో నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. నివేదికల ఆధారంగా ప్రభుత్వం పరిహారం ప్రకటిస్తుందని తెలియజేశారు. బాధితులు ఎవరుకూడా అధైర్య పడోద్దని ప్రతి ఒక్కరికి పరిహారం అందే విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. చరిత్రలో కనీవినీ ఎరుగని విపత్తు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంభవించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ప్రధాని మోడీతో సహా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. అనుకోకుండా సంభవించిన వరద విపత్తు వలన ఏపీకి భారీ నష్టం వాటిల్లిందన్నారు. ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తూ బాధితుల కోసం విరాళాలను సేకరిస్తూ శరవేగంగా కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. వరద విపత్తు సమయంలో సుజనా ఫౌండేషన్ సిబ్బంది, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, కూటమినేతల సహకారంతో బాధితులకు అండగా నిలిచామన్నారు.ప్రతిపక్ష హోదా కూడా లేని కొంతమంది నేతల మాటలు విని బాధితులు తొందరపడద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి పరిహారాన్ని అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో కూటమినేతలు పితాని పద్మ, తమ్మిన లీల కరుణాకర్, గన్ను శంకర్, సురభిబాలు కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా రెడ్డిగూడెంలో పూజా కార్యక్రమం నిర్వహించిన జనసేన నాయకులు



**రెడ్డిగూడెం సెప్టెంబర్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి)**:తిరుమల లడ్డూ ప్రసాదం వివాదం విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే ఈ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయం నందు వేంచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 22వ తేదీన గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారని,ఈ దీక్షలో ఆయన 11రోజులు పాటు ఉంటారు అని అనంతరం తిరుమల ఏడుకొండల స్వామిని దర్శించుకుంటారని తెలిపారు.ఉప ముఖ్యమంత్రి చేపట్టిన ఈ దీక్షకు సంఘీభావంగా ఈ రోజు అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది మిగిలిన 8రోజుల పాటు మండలంలోని గ్రామాలలో ఇదే విధంగా ప్రత్యేక పూజలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు విజయుబాబు, నాగేశ్వరరెడ్డి,బలగానిగోపీ,తోట క్రాంతిబాబు,బొల్లిపోగుప్రకాష్,కిరణ్ కుమార్ రెడ్డి,బాలకృష్ణ,చాట్లచందా,రామారావు, కృష్ణ,పెద్దబ్బాయి, మణికంఠ,కొండ,నాగరాజు, యువరాజు, శివనాగులు,ప్రవీణ్ ఇంకా కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫలించిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కృషి

### బాలుడి వైద్యానికి పది లక్షల మంజూరు చేసిన ప్రభుత్వం

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 24 (వార్తా ప్రభ)** స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కృషి ఫలించింది. బాలుడి వైద్యానికి ముందస్తు వైద్య ఖర్చులకోసం 10 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం. పట్టణంలో ఇటీవల వచ్చిన వరదల కారణంగా కొత్త భవదీప్ అనే బాలుడు(12) ఒక కాలు పూర్తిగా తొలగించి రెండో కాలుకు ఇన్ఫెక్షన్ రావడంతో. బాలుడిని సోమవారం హాస్పటల్లో పరామర్శించి వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య చేసిన అభ్యర్థనను. ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు 24 గంటలు గడవకముందే బాలుడు వైద్యానికి 10 లక్షలు మంజూరు చేశారు. దీనిపై స్పందించిన బాలుడి కుటుంబ సభ్యులు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య. ప్రభుత్వ అధికారులకు, మీడియా వారికి, శాసన సభ్యుల కార్యాలయ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.



# కొనకళ్ల త్యాగానికి గౌరవ ప్రతిఫలంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్



**కృత్తివెన్ను,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ రావు త్యాగానికి ప్రతిఫలం ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ పదవి లభించడం పట్ల కృత్తివెన్ను మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య హర్షం వ్యక్తం చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేటెడ్ పదవులు భర్తీల్లో భాగంగా బీసీ సామాజిక వర్గం నుండి 2009,2014 లో మచిలీపట్నం పార్లమెంటు సభ్యునిగా తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. 2024 ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా మచిలీపట్నం పార్లమెంటు సీటును జనసేన పార్టీకి త్యాగం చేశారు. జనసేన నుండి మచిలీపట్నం ఎంపీగా పోటీ చేసిన బాలశౌరి విజయంలో కీలక పాత్ర పోషించారు. కూటమి గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మాటను శిరసా వహించారు. నాయకుల త్యాగాలకు ప్రతిఫలంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిబద్ధతకు నిదర్శనంగా నారాయణరావుకు ఈ పదవి వరించింది.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ గా విశేష సేవలు అందించాలని రత్తయ్య ఆకాంక్షించారు.

# హనుమాన్ దేవాలయంలో 250 మందికి అన్న సమారాధన చేసిన దుర్గా వాసు జనరల్ స్టోర్స్



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణకు చేశారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి హనుమాన్ జంక్షన్ కు చెందిన దుర్గా వాసు జనరల్ స్టోర్స్ యజమాని తవ్వా పూర్ణచంద్రరావు, నాగ వెంకట దుర్గా దంపతులు సహకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్, దాత కుటుంబ సభ్యులు తవ్వా నాగబాబు , తవ్వా నాగ వెంకట వాసు, ఆలయ సిబ్బంది అర్చకులు సేవా బృందం వారు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు



**విస్సన్నపేట,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** స్థానిక వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సహకారంతో వాసవి క్లబ్ అధ్యక్షుడు పల్లపోతు చక్రవర్తి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు రీజియన్ చైర్మన్ అవగాహన పర్యటనలో భాగంగా ముఖ్య అతిథులుగా వి.ఎన్ (సిల్వర్ కే.సి.జి.ఎఫ్) నీలిశెట్టి. చెన్నకేశవులు (రీజియన్ చైర్ పర్సన్) పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో రీజియన్ టు గౌరవ అతిథులు నున్నా.వెంకటేశ్వర్లు (రీజియన్ కార్యదర్శి),పోలిశెట్టి కౌశిక్ (జోన్ చైర్ పర్సన్),ఆత్మీయ అతిథులు కుక్కడపు వెంకట నాగేశ్వరరావు (ఐపిసి) కుక్కడపు రామచంద్రమూర్తి (ఐపిసి),గంధం శైలజ(డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ ఫర్ విసిఐ రూరల్ మహిళ ప్రోగ్రామ్స్), అత్తులూరి శ్రీనివాసరావు (డిపీఓ) పాల్గొనగా విస్సన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగుల సౌకర్యార్థం ఆసుపత్రిలోని రోగులకు దుప్పట్లు అందించారు. నాగులూరు గ్రామానికి చెందిన దివ్యాంగులు ప్రవీణ్ కు ట్రై సైకిల్ ,రోడ్లపై చిరు వ్యాపారులకు నీడను కల్పించేందుకు గొడుగు లను పంపిణీ చేశారు.అనంతరం ఆర్యవైశ్య ప్రముఖులు కుక్కడపు. వెంకట నాగేశ్వరావు తిరువూరు ఏఎంసి వైస్ చైర్ పర్సన్ నియామకంతో వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ తరఫున ఘన సత్కారం చేయటం జరిగింది,ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి మున్నలూరి కేశవ గుప్త, వనిత కార్యదర్శి సంకా మాధవి,వాసవి క్లబ్ కోశాధికారి (వి.యన్) గంగిసెట్టి మధు, వనితా క్లబ్ కోశాధికారి కొలిశెట్టి దేవి కనకదుర్గ,కుక్కడపు సతీష్ కుమార్, పల్లపోతు.హరినాథ్ మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మండలంలోని పల్లగిరి గ్రామంలో మంగళవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఎంఎల్ఏ సౌమ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై వందరోజులు పూర్తి అయిందన్నారు. ఇంత తక్కువ కాలంలోనే సీఎం చంద్రబాబు అనేక పథకాలను అమలు చేశారన్నారు.ముఖ్యంగా పింఛన్లపెంపు, ఉచిత ఇసుక పాలసీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, మెగా డీఎస్సీ విడుదల, అన్న క్యాంటీన్ల ప్రారంభం తదితర వాటిని చేపట్టి ఇది చేతల ప్రభుత్వంగా నిరూపణ చేశారని తెలిపారు.వచ్చే దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా వైఎస్ జగన అపవిత్రం చేశారని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు గత వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం



**కంకిపాడు,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎండి కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని ఉప్పులూరు గ్రామంలో మంగళవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోడే ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలను వివరించి మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించి . ప్రజా వేదిక నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేయాలన్నారు . వంద రోజుల కూటమి పాలనలో ప్రజలు అందుకున్న లబ్ధిపై నేరుగా లబ్ధిదారులతో మాట్లాడేందుకు గాను సీఎం చంద్రబాబు ఇది మంచి ప్రభుత్వం పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.సంక్షేమం అభివృద్ధి వేగంగా చేస్తూ వంద రోజుల పాలనలోనే ప్రజల మన్ననలు పొందడం కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీనే వృద్ధులు వికలాంగులకు పింఛన్లు , ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నామని అన్నారు . ఐదు రెట్లు బడ్జెట్ పెంచిన చరిత్ర చంద్రబాబు ఒక్కడికే మాత్రమే ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరిచి కక్షపూరిత పాలన చేసినందుకే ప్రజలు బుద్ధి చెప్పారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నేరుసు రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ దేవినేని రాజా, మండల పార్టీ అధ్యక్షులు సూదిమెళ్ళ రవీంద్ర, ఎంపీడీవో అనూష, తహసిల్దార్ భావనారాయణ, సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓఎన్ జీసీ అధికారులతో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ భేటీ



**యానాం,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** యానాం నియోజకవర్గంలో ఉన్న మత్స్యకారులకి రావలసిన వేట నిషేదంకి సంబంధించిన పెండింగులో ఉన్న నిధులు మంజూరు చేయాలని సుమారు 5289 మంది లబ్ధిదారులకు ఓఎన్ జి సి సంస్థ ఇప్పటి వరకు 28/01/2022 నుండి 28/04/2023 వరకు 5289 మంది లబ్ధిదారులకు మత్స్యకారుల జీవనోపాధి పరిహారం కోసం పుదుచ్చేరి ప్రభుత్వానికి రూ. 91,23,52,500లు డిపాజిట్ చేసింది. రూ. 90,31,73,660 లు మొత్తానికి రీఫ్ [1] ద్వారా పాక్షిక యుటిలైజేషన్ సర్టిఫికేట్ కూడా పొందబడింది. మత్స్యకారుల జీవనోపాధి పరిహారం కోసం రూ.54,74,11,500లు మొత్తం 5289 సంఖ్యలకు. 9 నెలల కాలానికి (28 ఏప్రిల్ 2023 నుండి 28 జనవరి 2024 వరకు) లబ్ధిదారులు పరిశీలన చేసి మరో మూడు నాలుగు రోజుల్లో పుదుచ్చేరి ప్రభుత్వ ఖాతాలో జమ చేయునున్నట్లు ఓఎన్జిసి సంస్థ ఈ.డి రత్నేశ్ కుమార్ తెలిపారు.5289 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆ తర్వాత ప్రభుత్వం నుండి తమ తమ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ,గతంలో మాదిరిగా ఏ ఒక్క పైసా ఎవరికి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

# మేదరి సంఘం నేత కొంటూ ముకుందం ని పరామర్శించిన బీసీ ఐక్యవేదిక నేత "భేరి"



**హైదరాబాద్,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** మేదరి సంఘము మరియు బీసీ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కొంటూ ముకుందం ఊపిరితిత్తుల్లో నీరు చేరడం వల్ల అనారోగ్య పాలై కాంటినెంటల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. బీసీ నాయకులు కొంటూ ముకుందం ని మంగళవారం బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంటూ ముకుందం అన్న తొందరగా కోలుకోవాలని, భగవంతుని వేడుకంటూ వారు నిండు ఆయురారోగ్యాలతో సుఖసంతోషానందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. మరి ఎంతోమంది బీద, బడుగు బలహీన వర్గాలకు బీసీల పట్ల పోరాటం చేస్తున్నటువంటి కొంటూ ముకుందామన్న ఇంకా మున్ముందు బీసీ ఉద్యమానికి సారధ్యం వహించాలని కోరుతున్నా అన్నారు.బీసీల్లో కులగణన వచ్చే దాకా పోరాటం ఆగదని వ్యక్తం చేశారు. కొంటూ ముకుంద మన తొందరగా ఆరోగ్యం కోలుకోవాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు పట్లూరి కృష్ణమోహన్, వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ కొంటూ సుమన్ బీసీ యువ నాయకులు మరియు బీసీ సంఘాల్లో ఆసుపత్రికి వెళ్లి కొంటూ ముకుందం ని పరామర్శించారు.

# మైలవరంలో పొలం పిలుస్తోంది







**మైలవరం,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణం, పొందుగల గ్రామాలలోని రైతు సేవా కేంద్రంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు హాజర య్యారు.మైలవరంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడి డా.వి.హరిహరనాథ్ మాట్లాడుతూ గేదెలు కోసం సెమన్ రాయితీపైన సిద్ధం గా ఉందని తెలిపారు.పొందుగల గ్రామంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ యు.నరసింహారావు మాట్లాడుతూ రైతులం దరు ఈ పంట లో నమోదుచేసుకుని ఈ– కెవైసి (e-kyc) చేయించాలని తెలిపారు.ప్రతి పంటలో రసంపీల్చే పురుగుల నివారణ కు ఇమిడాక్లోప్రిడ్ లేదా రీజెంట్ పురుగు మందులు పిచికారి చెయ్యాలని సూచించారు.ఉద్యాన శాఖ ద్వారా రైతు సేవా కేంద్రాలలో స్ప్రింక్లర్లకు రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఏడిఏ యమ్.శ్రీనివాసరావు, ఏవో (DRC), విజయవాడ సత్యవతి,వి ఏ ఏ లు పాల్గొన్నారు.

# హట్టహాసంగా ప్రారంభమైన ఎస్ జి ఎఫ్ ఐ నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు





**మార్కాపురం,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నందు మంగళవారం నాడు ఎస్ జి ఎఫ్ ఐ నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు మరియు సెలక్షన్స్ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో అతిధులుగా మండల విద్యాశాఖ అధికారులు రాందాస్ నాయక్, శ్రీనివాసులు, పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఎస్జీఎఫ్ఐ సమన్వయకర్త ఎం జాహ్నవి ప్రియ పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక శారీరక వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. క్రీడలలో పాల్గొనడం వలన సమాజంలో ఇతరులతో పెద్దలతో ఎలా మెలగాలో సమాజం పట్ల ఎలా నడుచుకోవాలో వివిధ వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలో అన్ని విధాలుగా పరిపూర్ణ వ్యక్తిత్వం గల వ్యక్తిగా అభివృద్ధి చెందగలరు. మొదటి రోజైన మంగళవారం నాడు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుంచి దాదాపుగా 500 మంది విద్యార్థి విద్యార్థిను పాల్గొన్నారు. మొదటిరోజు విద్యార్థిని విద్యార్థులకు అండర్ 14, అండర్ 17 వయస్సు గల విద్యార్థిని విద్యార్థులకు అథ్లెటిక్స్, బ్యాట్మెంటన్, యోగ, చెస్ నందు పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించి వారిని జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని నియోజకవర్గం ఎస్జీఎఫ్ఐ కార్యదర్శి & ఫిజికల్ డైరెక్టర్ జాహ్నవి ప్రియ తెలియజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల నుంచి అథ్లెటిక్స్ ఐజ నందు అండర్ 17 విభాగంలో ద్వితీయ బహుమతి అభి 9వ తరగతి, 100 మీటర్ల పరుగు పందెం నందు అండర్ 14 విభాగంలో వి మహేష్ మొదటి బహుమతి, అండర్ 14 విభాగంలో 100 ఇంటూ 4 విభాగంలో మొదటి బహుమతి, అండర్ 17 చెస్ నందు ఎస్ కౌశిక్ ద్వితీయ బహుమతి అందుకున్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ ఆవిష్కరణ



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** జన విజ్ఞాన వేదిక ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగించి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక దోహదపడిందని బాపులపాడు మండల జన విజ్ఞాన వేదిక గా గౌరవ అధ్యక్షులు వీరమాచినేని సత్య ప్రసాద్ అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలు వలన విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం అలవాటు అవుతుందని, శాస్త్ర విజ్ఞానం అందిపుచ్చుకోవాల్సిన ఆవశ్యకత తెలుస్తుందని ప్రతి ఒక్కరూ చెకుముకి పత్రికను చదువుకోవాలని అధ్యక్షులు విడిఎస్ ప్రసాద్ అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ ఈనెల 25న పాఠశాల స్థాయి, మండల స్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల 8 9 10 తరగతిలో ఒక జట్టుగా ఏర్పడి పాఠశాల స్థాయిలో పాల్గొనాలని ఇప్పటికే ప్రశ్నాపత్రాలు వివిధ పాఠశాలకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెలమర్తి రవిబాబు ఇటీఎఫ్ మండల కార్యదర్శి దొనే శ్రీహరి, మానవత సభ్యులు దయాల ప్రభాకర్ రావు,ఉపాధ్యాయులు ఎమ్మెస్సార్ ప్రసాద్, పూర్ణ చంద్ర ఆచార్యులు, జి గోవర్ధన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపిడివో ను సన్మానించిన సర్పంచ్ లు



**జి.కొండూరు,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** బదిలీపై వెళ్తున్న ఎంపిడివో పి.అనురాధ ను మండలంలోని కోడూరు, గడ్డమణుగు గ్రామ సర్పంచ్ లు వంగూరి ప్రసాద్, ప్రత్తిపాటి రవీంద్ర కుమార్ లు ఘనంగా సత్కరించారు. స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో బదిలీపై వెళుతున్న పలువురు అధికారులకు వీడ్కోలు పలికేందుకు మంగళవారం ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ వంగూరి ప్రసాద్, సర్పంచ్ పత్తిపాటి రవీంద్ర కుమార్ లు ఎంపిడివో అనురాధ కు మెమొంటో,పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు.

# సీనియర్ వైద్యులు గోగినేని అనారోగ్యంతో కన్నుమూత



**నూజివీడు,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** గొల్లపల్లి గ్రామ వాస్తవ్యులు ప్రముఖ వైద్యులు సంఘ సేవకులు శ్రీ గోగినేని భాస్కర రావు గారు(86 స) నిన్న రాత్రి అనారోగ్యంతో పరమపదించినారు. ఈ రోజు వారి అంతిమ సంస్కారములు బావుల పాడు హిందూ స్మశానవాటిక లో వారి కుమారులు (విజయ్ బాబు, బాలా జి లు)నిర్వహించారు. భాస్కరరావు గారు మొదటి తరం బిజెపి నాయకులు ఉమ్మడి కృష్ణ జిల్లా పార్టీ లో కిసాన్ మోర్చ అధ్యక్షుడు గా, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గా, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పార్టీ కౌన్సిల్ మెంబర్ గా, గొల్లపల్లి శ్రీ రఘునాథస్వా మి దేవస్థానం బోర్డు చైర్మన్ గా మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో పలు పదవులు నిర్వహించారు.పేదల వైద్యులు. భాస్కరరావు గారికి ఇద్దరు కుమా రులు మరియు ఒక కుమార్తె ఉన్నారు వారు కూడా వైద్య & న్యాయ రంగంలో సేవలుఅందిస్తున్నారు. ఈ రోజు భాస్కరరావు గారికి నివాళులు అర్పించన వారిలో,చలంశెట్టి రమేష్,చలసాని ఆంజనేయులు, ఆళ్ల గోపాలకృష్ణ, దాసరి బలవర్ధన రావు,మట్ట శ్రీనివాస్, గోగినేని రఘు బాబు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, బిజెపి పార్టీ తరుపున గోగినేని శ్రీనివాస్ కుమార్ అప్పారావు పార్టీ కండువా వేసి నివాళులర్పించారు. ఆయన పవిత్రమైన ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించుదాం.

# తెగులు నివారణ పై అవగాహన



**కంకిపాడు,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** మండలంలోని తెన్నేరు, మారేడుమాక గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి మాధురి కిరణ్ నిర్వహించారు. దీనిలో భాగంగా వరి పైరు చేతికి వచ్చే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై,తీసుకోవలసిన చర్యలపై రైతులకు సూచించారు. వరి పొలాలలో ఎక్కువగా పొడి తెగులు ప్రభావం ఉన్నట్లు గమనించి వాటి నివారణకు పిచికారి చేయవలసిన మందులను, వాడే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సురేష్ ,శివకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ను కలిసిన రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్

- వరద బాధితుల కోసం లక్ష విరాళం అందచేత



**చల్లపల్లి / అవనిగడ్డ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ , ఆర్ కె కన్వెన్షన్ అధినేత రావెళ్ళ ఉదయ్ కుమార్ మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వరద బాధితుల సహాయార్థం తమవంతు సాయంగా లక్ష రూపాయల విలువైన చెక్ ను ఆయనకి అందించారు. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో వరద బాధితులకు , విద్యార్థులకు, క్రీడాకారులకు, పేదలకు రావెళ్ళ ఫౌండేషన్ తరుపున చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు . రావెళ్ళ ఫౌండేషన్ సేవల్ని ముఖ్యమంత్రి అభినందించి అవకాశం ఉన్నంత మేరకు మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని , పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్లు రావెళ్ళ ఫౌండేషన్ ప్రతినిధులు వివరించారు.కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కిలారు సోమశేఖర్, బత్తిన రాజేష్ బాబు, కాకర్లపూరి తేజా రాజు పాల్గున్నారు.

# ఏపీ ట్రికార్ సభ్యునిగా శలపాటి



**పెడన,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యునిగా శలపాటి వీరప్రసాద్ నియమితులయ్యారు. ప్రస్తుత ఆయన పెడన మండల టిడిపి అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో శలపాటికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది అనే చెప్పాలి. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో శలపాటి టిడిపి విజయానికి చేసిన విశేష కృషికి గాను ఈ గౌరవం దక్కిందని పలువురు భావిస్తున్నారు. సలపాటి బీసీ సామాజికవర్గానికి చెందినప్పటికి షెడ్యూల్ ట్రైబ్స్ వారికి సేవ చేసుకునేందుకు అవకాశం లభించటం విశేషం అనే చెప్పాలి.. అయితే ఈ నియామకం పట్ల కొన్ని సందేహాలు ఉన్నాయి. బీసీ నాయకుడిని ఈ పదవికి నియమించడం పట్ల పలువురిలో తలెత్తుతున్న సందేహాలను పార్టీ హై కమాండ్ నివృత్తి చేయవలసి ఉంది.

# రైతు సంక్షేమమే తెలుగుదేశం లక్ష్యం : మంత్రి పార్థసారధి



**ఆగిరిపల్లి,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** రైతాంగం క్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. మండల పరిధిలోని సగ్గూరులో మంగళవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మంత్రి పార్థసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయం,యువతకు ఉపాధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. దేశమంతా పట్టణీకరణ, పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడం, తదితర కారణాలతోపాటు వ్యవసాయ పనులలో కూలీల కొరత ఒక కారణంగా, వ్యవసాయం వైపు ఎవరూ మొగ్గుచూపడంలేదన్నారు. ప్రతీ రైతు సంతోషంతో వ్యవసాయం చేయడమేకాక, యువతను వ్యవసాయం వైపు మరల్చేందుకు వరి నాటు యంత్రాలు, పంటకోత మిషన్లు, డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందులు చల్లడం వంటివి సాగులో ఆధునిక టెక్నాలజీని ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా డ్రోన్లలో కృత్రిమ మేధస్సు సాఫ్ట్వేర్ అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. వీటిని కొనుగోలుకు రైతులకు ప్రభుత్వం 50 శాతం వరకు సబ్సిడీ ని అందిస్తుందని చెప్పారు.వ్యవసాయంలో రాష్ట్రంలో 70, 80 శాతం మంది కౌలు రైతులేనని, బ్యాంకర్లు అందించే పంట రుణాలు లక్ష కోట్లలో కేవలం వెయ్యి నుండి 2 వేల కోట్ల మాత్రమే కౌలు రైతులకు రుణాలు అందిస్తున్నారని, ఈ పద్ధతిని మార్చి కౌలు రైతులందరికీ బ్యాంకర్లు రుణ సౌకర్యం కల్పించేలా సాగుచేసే కౌలు రైతుల పేరిట సంవత్సరం పాటు చెల్లుబాటు అయ్యేలా వ్యవసాయ శాఖాధికారులు, ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారన్నారు. ఈ ధ్రువీకరణ పత్రం ఆధారంగా బ్యాంకర్లు రుణాలను మంజూరు చేస్తాయన్నారు. వ్యవసాయ పరిశోధనలు క్షేత్రస్థాయిలో పొలాల్లోకి వెళ్ళినప్పుడే పరిశోధనలకు సార్ధకత చేకూరుతుందన్నారు. వ్యవసాయ శాఖాధికారులు ప్రతీరోజు గ్రామాలలో పర్యటించి, సాగులో మెళకువలు, ఉత్తమ యాజమాన్య పద్ధతులు, శాస్త్రవేత్తలు చేసిన సరికొత్త పరిశోధనలను చిన్న, సన్నకారు రైతులకు అవగాహన కలిగించాలన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధనకు అవసరమైన మెళకువలను రైతులకు తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం సొమ్మును ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందన్నారు. చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సమస్యను పరిశీలించి, గత ప్రభుత్వం రైతులకు ఇవ్వవలసిన ధాన్యం బకాయిల సొమ్మును 1,640 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేసిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదల కారణంగా ఆస్థి, పంట నష్టపోయిన వారికి 15 రోజులలోనే పరిహారం అందించడం జరుగుందని, ఈనెల 25వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పరిహారాన్ని బాధితుల ఖాతాలో జమచేస్తున్నారన్నారు. ఏలూరు జిల్లాలో 5,786 మంది రైతులకు 7 కోట్ల రూపాయల పంటనష్ట పరిహారాన్ని నేరుగా రైతుల ఖాతాలో బుధవారం వెయ్యనున్నారన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తిచేసి నూజివీడు ప్రాంత రైతుల సాగునీటి కష్టాలను తీరుస్తానని మంత్రి పార్థసారధి చెప్పారు. తెలంగాణా ప్రభుత్వంతో మాట్లాడి నాగార్జునసాగర్ ద్వారా నూజివీడు ప్రాంత రైతులకు ప్రస్తుత వ్యవసాయ సీజన్లో సాగునీరు అందిస్తున్నామన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా నూజివీడు నియోజకవర్గంలో చెరువులకు గండ్లు పడ్డాయని, వాటిని 32 కోట్ల రూపాయలతో మరమ్మత్తులు త్వరలోనే చేయిస్తామని మంత్రి పార్థసారధి ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశానికీ వెన్నుముక రైతన్నని, జిల్లాలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా తక్కువ సాగు ఖర్చుతో, అధిక దిగుబడి సాధనకు తీసుకోవలసిన ఉత్తమ యాజమాన్య పద్ధతులు గురించి వ్యవసాయాధికారులు ప్రతీ గ్రామానికి వెళ్లి రైతులకు అవగాహన కలిస్తారన్నారు. డ్రోన్ల ద్వారా పొలాల్లో ఎరువులు, పురుగుమందుల చల్లడం మంత్రి పరిశీలించారు. వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖాధికారులు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక జేడీ లు హబీబ్ భాషా, నెహ్రు బాబు, ఉద్యానవనాల శాఖ డిడి రామ్మోహన్, సూక్ష్మ సేద్య పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రవికుమార్, నూజివీడు వ్యవసాయాధికారి చాముండేశ్వరి, తాసిల్దార్ పిఎస్వి ప్రసాద్, ఎంపిడిఓ అబ్దుల్ సలాం, మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్నారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు, పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహ ప్రతిష్టకు సహకరిస్తా : ఎమ్మెల్యే రాము



**గుడివాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** సూపర్ స్టార్ కృష్ణ సీనియర్ అభిమానులు స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము ని కలసి కృష్ణా గారి విగ్రహ ప్రతిష్ట కి సహకరించ వలసి నదిగా కోరియున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే రాము సానుకూలంగా స్పందించి విగ్రహ ప్రతిష్టకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రజాశక్తి అధ్యక్షులు అడుసుమిల్లి రాజేంద్రప్రసాద్, మహదేవన్, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, పాలడుగు రాంబాబు, కేబుల్ శ్రీనివాస్, పొట్ల శీను, పొగిరి రమణ, కొత్త పూర్ణచంద్రరావు, పెద్ది రమణ, రాజు మరియు గుడివాడ పట్టణ కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగైపోతున్న సంప్రదాయ నాట్య, జానపద నృత్య రీతులను పరిరక్షించుకోవాలి : రోటరీ అధ్యక్షులు టి.ఎన్. రాజశేఖర్..

- గుడివాడ రోటరీ యువజనోత్సవాలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు క్లాసికల్ మరియు ఫోక్ డ్యాన్స్ పోటీలు..





**గుడివాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** కనుమరుగైపోతున్న సంప్రదాయ నాట్య, జానపద నృత్యరీతులను పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ అధ్యక్షులు టి.ఎన్ రాజశేఖర్ అన్నారు. రోటరీ యువజనోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక జి.వి. పూర్ణచంద్రరావు రోటరీ భవన్ నందు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు క్లాసికల్ మరియు ఫోక్ డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఈ డ్యాన్స్ పోటీల వలన నేటి తరానికి మన సంస్కృతీ, సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి వాటి ఆవశ్యకత తెలుస్తుందని అన్నారు. క్లబ్ యువజన కార్యక్రమాల డైరెక్టర్ వై.రెడ్డియ్య చౌదరి మాట్లాడుతూ ఈ డ్యాన్స్ పోటీల వలన రొటీన్ చదువులకు భిన్నంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక వ్యాయామం కూడ జరిగి ధృఢత్వం పెరుగుతుందన్నారు. ఈపోటీలు క్లాసికల్ సబ్ జూనియర్స్, క్లాసికల్ జూనియర్స్, ఫోక్ సబ్ జూనియర్స్, ఫోక్ జూనియర్స్ అనే నాలుగు విభాగాలలో సోలో, గ్రూప్ అను ఉప విభాగాలుగా నిర్వహించడమైనది. ఈ పోటీలలో షుమారు 120 మంది విద్యార్థినులు వివిధ పాఠశాలల నుండి పాల్గొన్నారు. కాగ ఈ పోటీలకు స్వామిదాసు మాస్టారు, బంగారుబాబు లు న్యాయనిర్ణే తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జి.కిరణ్ బాబు, కోశాధికారి నరహరిశెట్టి ప్రసాద్, రోటరి పూర్వాధ్యక్షులు ఏ. సుబ్రహ్మణ్యేశ్వర రావు, పొన్నూరు రామకృష్ణ, బలుసు శంకరరావు, పూర్వ కార్యదర్శి గండు నరేష్, సభ్యులు తుమ్మల శివాజీ కుటుంబరావు, ఎన్ మాధవకుమార్, యలమంచిలి నాగేశ్వరరావు, ఉప్పలపాటి మారు తీ ప్రసాద్, వి డి ఎస్ శంకర్, కె. హరికృష్ణంరాజు, ఏఎస్విఎన్ మారుతీ కుమార్, ఎం.చినకుమారి, బి. జ్యోతీశ్వరరావు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# దుక్కిపాటి పుట్టినరోజు సందర్భంగా "పేదలకు అన్నదానం"



**గుడివాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** సీనియర్ పాత్రికేయులు దుక్కిపాటి వెంకట కృష్ణారావు మనుమడు భువనేష్ శ్రీ భూషణ్ రెండవ పుట్టినరోజు ను పురస్కరించుకొని కృష్ణారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గుడివాడ అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షురాలు దండమూరి జయలక్ష్మి, సీతారామస్వామి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదానం నిర్వహించి.. భువనేష్ శ్రీ భూషణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఖాదీ స్టోర్ అధినేత గఫార్, శ్రీకృష్ణ యాదవ్ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరి కుమార్ యాదవ్, జాజుల తాతారావు, మరియు భువనేశ్వర్ శ్రీ భూషణ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మరియు వక్తలు భువనేష్ శ్రీ భూషణ్ కు ఆశీర్వాదించారు.

# జై భారత్ నేషనల్ పార్టీ గుడివాడ ఇంఛార్జి పదవికి రాజీనామా చేసిన హేమంత్ కుమార్ అల్లూరి..



**గుడివాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** ప్రముఖ మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీ నారాయణ అధ్యక్షతన కొనసాగిన జై భారత్ నేషనల్ పార్టీ లో రాజీనామాల పర్వం మొదలైంది. 2024వ సార్వత్రిక ఎన్నికలలో జై భారత్ నేషనల్ పార్టీ గుడివాడ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసిన యువ న్యాయవాది హేమంత్ కుమార్ అల్లూరి పార్టీకి రాజీనామా చేస్తు, తన రాజీనామా లేఖని పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ కి వాట్సప్ మాధ్యమానా అందచేస్తు మీడియా ముఖంగా తెలియచేసారు. మధ్య తరగతి వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన యువ న్యాయవాదైన తనకి గత ఎన్నికలలో గుడివాడ నియోజకవర్గంలో పార్టీ తరుపున అభ్యర్థిత్వం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతు, గత కొన్ని నెలలుగా పార్టీ విధి విధానాలు, వ్యవహారశైలి, రాజకీయ నిశ్శబ్దం, ఆంధ్ర రాష్ట్ర రాజకీయ పరిణామాలు మరియు సమాజహిత, సామాజిక అంశాలాపై ఆశించిన స్థాయి-లో పార్టీ స్పందన లేమితనం మరియు ఇతర నిరుత్సాహ సంఘటనల రీత్యా పార్టీ నుండి నిష్క్రమిస్తున్నట్టు, ఓటు వేసిన గుడివాడ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు, రాజీనామా లేఖ రాజకీయపరమైనదని, వ్యక్తిగతంగా ఎల్లప్పుడు జె.డి తనకి ముఖ్యపాత్రులని రాజీనామా లేఖలో తెలియజేసారు. భవిష్యత్తు రాజకీయ కార్యచరణ త్వరలో ప్రకటిస్తానన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు పోరాడదాం..



**గుడివాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** సమాజ సేవ సామాజిక బాధ్యతని దానిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు సామాజిక స్పృహ కల్గి ఉండాలని, ప్లాస్టిక్ వినియోగం వలన భూగోళానికి నష్టం వాటిల్లుతుందని దాని పర్యావసానంగా భావితరాల మనుగడకు ముప్పు వాటిల్లుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి మొక్కలు నాటడం వలన విద్యార్థులు పర్యావరణాన్ని రక్షించ గలుగుతారని ఆకాంక్షించారు. ఎన్.ఎస్.ఎస్. దే సందర్భంగా కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యమ-ంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎం.జేసు బాబు, ఎ. గ్రీష్మ మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు పంచాయితీ ఆఫీసు వద్ద కార్మికుల "నిరసన"



**గుడివాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త పిలుపులో భాగంగా గుడ్లవల్లేరు పంచాయితీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక పంచాయితీ ఆఫీసు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షురాలు మేకల జయలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. పంచాయతీల్లో టెండరు విధానం రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వమే పంచాయితీ కార్మికులకు జీతాలు చెల్లించాలని, పీఎఫ్ ఖాతా తెరవాలని దుస్తులు కొబ్బరినూనె చెప్పులు ఇవ్వాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికుల నాయకులు నాగేశ్వరమ్మ, సత్తెమ్మ, సుమతి, ఆగ్నేసు, చంద్రకళ, సుమలత, ఉష, రామస్వామి, కోటేశ్వరరావు, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియు కాకినాడ అటానమస్ హోదాను అందుకున్న గుడివాడ వీ.కే.ఆర్ ఇంజినీరింగ్ కళాశాల





**గుడివాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** మంగళవారం గుడివాడ వీ.కే.ఆర్, వీ.ఎన్.బి అండ్ ఏ.జి.కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కు పది సంవత్సరాల పాటు అనగా 2034 వరకూ అటానమస్ కళాశాల గా గుర్తింపును ఇస్తూ జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, కాకినాడ ఇన్ చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డా॥ కె.వి.ఎస్.జి.మురళీ కృష్ణ ధృవీకరణ పత్రాన్ని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో అందిస్తున్న అత్యున్నత విద్యా విధానం, ప్లేస్మెంట్స్, విద్యార్థుల ఫలితాలు, అత్యాధునిక ప్రయోగ శాలలు మరియు కళాశాల పనితీరుకి జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం యుజిసి ఇచ్చిన అటానమస్ హోదాను ధృవీకరిస్తూ అధికారికంగా నేటి నుండి అటానమస్ కళాశాలగా గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు. వీ.కే.ఆర్ కన్వెషన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ అకడమిక్ డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్ ని, ప్రిన్సిపాల్ డా॥ ఎస్.హెచ్.వి.ప్రసాద రావు ని, డీన్స్, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులను అభినందించారు. తదుపరి విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

# గుడివాడ ఎంపిడివోగా విష్ణుప్రసాద్ బాధ్యతల స్వీకరణ

- శుభాకాంక్షలు తెలిపిన ఏఈలు, కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది..





**గుడివాడ,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గా రెడ్డిగూడెం మండలంలో పనిచేస్తున్న బివై విష్ణుప్రసాద్ బదిలీపై వచ్చి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన అదే కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ క్రమంలో నందివాడ మండలంలోను బాధ్యతలు కొనసాగించారు. ఎన్నికల సమయం లో ఇక్కడి నుండి బదిలీపై వెళ్ళారు. మరల తిరిగి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గుడివాడకు విచ్చేశారు. బాధ్యతలు స్వీకరించిన విష్ణుప్రసాద్‌కు ఏఈలు, కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణుప్రసాద్ మాట్లాడుతూ గతంలో పనిచేసిన అనుభవం ఉందని, మండలాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాఏశ్రీనన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని తెలిపారు.

# స్వచ్ఛాతా హీ సేవ లక్ష్య సాధనలో డ్రోన్ సేవల వినియోగం

- స్వచ్ఛంధ్రా కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు
- రాష్ట్రంలోని నగర పాలక సంస్థలలో పైలెట్ ప్రాజెక్టు
- భిన్న కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రచారం కోసం డ్రోన్‌లు



**అమరావతి,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** స్వచ్ఛాతా హీ సేవ లక్ష్య సాధనలో డ్రోన్ సేవలను వినియోగించుకోనున్నట్లు స్వచ్ఛంధ్రా కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్రంలోని వివిధ నగర పాలక సంస్థలలో డ్రోన్ సేవలను ప్రతిపాదించామన్నారు. ఎపి డ్రోన్స్ కార్పొరేషన్‌తో మద్దతుతో పరిశుభ్రత లక్ష్య యూనిట్ల గుర్తింపు, ఇతర కార్యక్రమాల కోసం డ్రోన్ సేవలు ప్రవేశపెడుతున్నామన్నారు. తిరుపతి, రాజమండ్రి, వైజాగ్, విజయవాడ, గుంటూరు, నెల్లూరు నగర పాలక సంస్థలలో డ్రోన్ సేవలను ఉపయోగించాలని ప్రాధమికంగా నిర్ణయించామని, ఇప్పటికే అయా నగర పాలక సంస్థలలో వీటి వినియోగం ప్రారంభించామన్నారు. స్వచ్ఛాతా హీ సేవ నేపథ్యంలో పరిశుభ్రత లక్ష్య యూనిట్ల ఎంపికతో పాటు పనులు పూర్తి అయిన తరువాత తనిఖీ చేయడానికి డ్రోన్లు ఎంతో ఉపయోగపడతాయని గంధం చంద్రుడు పేర్కొన్నారు. ప్రమాణాల మేరకు పరిశుభ్రత లక్ష్య సాధన కోసం నిర్దేశించుకున్న ప్రదేశాలు శుభ్రం చేయబడ్డాయా, లేదా అన్న విషయాలను పర్యవేక్షించడానికి స్వచ్ఛాతా హీ సేవ కార్యక్రమాలలో భాగంగా డ్రోన్స్ సేవలు ఉపయోగించబడుతున్నాయన్నారు. మరోవైపు అక్టోబరు 2 వరకు జరిగే విభిన్న కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రచారం కోసం డ్రోన్‌లను ఉపయోగిస్తామని, తద్వారా మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. డ్రోన్‌లను ఉపయోగించి సేకరించిన డేటాను భవిష్యత్తు అవసరాల కోసం డాక్యుమెంటేషన్ చేస్తామని, మరోవైపు భారత ప్రభుత్వం స్వచ్ఛాతా హీ సేవ కార్యక్రమం కోసం రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌తో ఈ డ్రోన్లను అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు సమాచారం అందేలా ప్రయత్నిస్తామని చంద్రుడు వివరించారు.

# రైతు సంక్షేమానికి , ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది

- గన్నవరం నియోజక వర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు వారి ఖాతాలకు సొమ్ము జమ చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజారోగ్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. మంగళవారం గన్నవరం లో రూ.8.75 లక్షల మేర నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని, రూ.23.94 లక్షల రూపాయలు మేర నిధులతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలం లో అందించడానికి రైతు సేవా కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. రైతులకు మేలు చేసే కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేస్తుందని అన్నారు . రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల సమస్యలన్నీ పరిష్కరించ బడతాయన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో పాటు వ్యవసాయం సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కేంద్రాలు ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు. ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మంచి వైద్యం అందిస్తామని చెప్పారు . గత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదేలిసిందని ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకుండా ఆరోగ్య శ్రీ ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాస్తి వేంకటేశ్వర రావు , టీడీపీ నేతలు సులోచన రాణి , దొంతు చిన్నా , సత్యం , నాని , కె. సుధీర్ , తులసి , నాగేంద్ర మణి, జన సేన నేత చిమటా రవి వర్మ , బీజేపీ నేత చందు.. నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# అంబేద్కర్ నగర్ గా పేరు మార్పు



**కంకిపాడు,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** గతంలో పిలిచే లాక్కుగూడెం, బుడ్డోడుగూడెం, హరిజనవాడ, దళితవాడ పేర్లను తొలగిస్తూ అంబేద్కర్ నగర్ గా పేరు మార్చినట్లు కంకిపాడు సర్పంచ్ బాకీ రమణ, ఉపసర్పంచ్ రాచూరి చిరంజీవి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో పిలిచే ఆ పేర్లను తొలగించి అంబేద్కర్ నగరగా నామకరణ చేసి గ్రామపంచాయతీలో తీర్మానం చేసి, మండల పరిషత్ కార్యాలయం మరియు జిల్లా కలెక్టర్ కి పంపించడంతో అంబేద్కర్ నగర్ గా పేరు మార్పు చెందినట్టు ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. దీనికి నిదర్శనంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ లిస్టులో అంబేద్కర్ నగర్ గా పేరు నమోదయి వచ్చిందని పేర్కొన్నారు. దీనిని ప్రతి ఒక్కరు గుర్తించి, గ్రామస్తులు, సోషల్ మీడియా, పత్రిక వారు అంబేద్కర్ నగరగా గుర్తించి ఉచ్చరించాలని, కార్యక్రమాల్లో ఆ ఏరియా పేరుని ప్రచురించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వెంకటాపురం లో పొలం పిలుస్తోంది



**జి.కొండూరు,సెప్టెంబరు 24 (వార్తాప్రభ) :** మండలంలోని వెంకటాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రం ఆవరణలో మండల వ్యవసాయ అధికారి ఎం.రామ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పొలం పిలుస్తుంది కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ యు.నరసింహారా వు మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు యమ్.శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు. మిగిలిన కొద్దిపాటి పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయ అధికారులు, సిబ్బంది అందించే సూచనలు, సలహాలు రైతులు పాటించాలని కోరారు. ఏడిఏ శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆగష్టు, సెప్టెంబరు నెలలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టం వివరాలు తెలియజేశారు. వరి 5,705 ఎకరాలు, పత్తి 3,567 ఎకరాలలో పంటనష్టం కింద పరిగణలోనికి తీసుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జి.కొండూరు పశువైద్య ధికారితో శైలజ, ఎంపీటీసీ విజయ శ్రీ, తెలుగు దేశం పార్టీ గ్రామ నాయకులు కేసరి వెంకటేశ్వరరెడ్డి, యరమల సంజీవరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వుయ్యూరు నరసింహారావు,వీఆర్వో రాజేష్, వీఆర్ఏ విజయ్,విఏఏ శిరీష, సాయి, రైతులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188